VISALAANDHRA, VIJAYAWADA Phone 376

ఉదయం

** Regd No. H. 203

# విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 34 ] విజయవాడ 27—4—1966 బుధవారం [ 6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

| | ఏజెంటుద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| సంవత్సరం | రు. 38 00 | రు. 45 00 |
| ఆరు మాసాలు | 19 00 | 22 50 |
| మూడు మాసాలు | 9 75 | 11 25 |
| ఒక మాసం | 3 25 | 3 75 |

## జపాన్‌లో రైల్వే కార్మిక సమ్మె

టోక్యో, ఏప్రిల్ 26

జపాన్‌లో యీరోజు రైల్వే కార్మికులు ఆకస్మికంగా సమ్మెకుదిగారు. దేశం నలుమూలలా రైళ్ళు నిలిచిపోయాయి.

# తాష్కెంట్ సద్భావాన్ని కొనసాగించడం ఏకపక్షంగా సాధ్యపడదు

## విదేశాంగశాఖ పద్దుపై చర్చముగిస్తూ లోక్‌సభలో శ్రీ స్వరణ్ సింగ్ వ్యాఖ్య

### వియత్నాం సమస్యపై లోగడ విధానంలో మార్పు లేదని ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

భారతదేశం తాష్కెంట్ ఒప్పందాన్ని, ఆ ఒప్పందం ఫలితంగా యేర్పడిన సద్భావ సరళిని తుచ తప్పకుండా ముందుకు తీసుకొని వెళ్ళాలనే యీనాటికీ వాంఛిస్తూవుంది. అయితే యిది యేకపక్షంగా సాధ్యంకాదు. పాకిస్తాన్ గూడా యిందుకు సుముఖంగా వున్నప్పుడే సాధ్యం. అని విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ యీరోజు లోక్‌సభలో చెప్పారు.

తమశాఖపద్దులపై సభలో జరిగిన చర్చకు సమాధానం యిస్తూ ఆయన యీ ప్రసంగం చేశారు.

శాంతియుత పద్ధతులద్వారా మనకు వారితోవున్న వివాదాల పరిష్కారానికి శాయశక్తులా ప్రయత్నిస్తూనే మన బలాన్ని పెంచుకుంటూ, మన జాగ్రత్తలో మనం వుంటాం అని ఆయన అన్నారు.

#### చైనా-పాక్ సంబంధాలు

ఇటీవల వెలువడిన అయూబ్ లీషావ్‌వి సయుక్త ప్రకటనను ప్రస్తావించి, అది చైనా పాకిస్తాన్ దేశాల మధ్య ఒక రక్షణ సంధి స్వభావం కలిగి వుందని ఆయన వ్యాఖ్యానించారు.

#### వియత్నాం సమస్య

వియత్నాం సమస్యను ప్రస్తావించి జెనీవా ఒప్పందాన్ని పాటించడం ద్వారానే ఆ సమస్య పరిష్కారమయ్యే ఆశ ఏమైనా వుంటుంది అని ఆయన అన్నారు.

ఈ స్వవిహారంలో ఇబ్బందుల పరిష్కారానికి దారితీసే సంప్రతింపులు ప్రారంభించవలసేటందుకు మన శక్తినంతా ధారపోసి కృషి చేస్తాం అన్నారాయన.

విదేశాంగశాఖ తాజానివేదికలో పొందుపరచినదే, యీ సమస్య విషయంలో భారత ప్రభుత్వం అభిప్రాయం. అది చాలా స్పష్టంగా వున్నది. అని ఆయన మధ్యలో అడ్డు ప్రశ్నలడిగిన కొందరు సభ్యులకు సమాధానం యిచ్చారు.

#### ఇండో అమెరికన్ ఫౌండేషన్‌కు సమర్థన

ఇండో అమెరికన్ ఫౌండేషన్ పథకాన్ని ఆయన సమర్థించారు. మనం ఉద్యోగరంగం మీద సుమారు 400 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబోతున్నాం. ఈ ఫౌండేషన్ ద్వారా లభించే మొత్తం 4.5 కోట్లకు మించదు. అంతమాత్రాన. మన విద్యావ్యవస్థ అంతా తారుమారైపోతుందని ఎందుకు ఆందోళన పడాలి? అని ఆయన ప్రశ్నించారు.

### పంచదార ఎగుమతి వల్ల 14 కోట్ల ఆదాయం

#### లోక్‌సభలో ఆహార మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

ఈ సంవత్సరం పంచదార ఎగుమతివల్ల 13 నుండి 14 కోట్ల రూపాయలు ఆదాయం రావచ్చునని అంచనా వేస్తున్నామని కేంద్ర ఆహారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎ.పి. సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ భాగె ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆయన 1966 సంవత్సరంలో 3.97 లక్షల టన్నుల పంచదారను ఎగుమతి చేసేందుకు భారత పంచదార మిల్లుల సంస్థకు అధికారం యివ్వబడిందని అన్నారు.

పంచదార ఎగుమతి, స్వదేశంలో వినియోగానికి క్లిష్ట పరిస్థితి కల్పించదని శ్రీ సింగ్ విశ్వనాథ్‌పాండేకు సమాధానంచెప్పారు.

మంగళూరు వద్ద ఓడరేవును రు.27కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు మంగళూరు హార్బర్ ఛీఫ్ ఇంజనీర్ ఒక పథకాన్ని తయారుచేశారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభకు హాజరైన భారతకమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గ సభ్యులు శ్రీ తమ్మారెడ్డితో కరచాలనం చేస్తున్న సోవియట్ మంత్రిణి శ్రీమతి ఫుర్ట్‌సేవా

### దిపూ రైలు ప్రమాదంపై పార్లమెంటు సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

దిపూ రైలు ప్రమాదంవల్ల పార్లమెంటులోని అన్ని పక్షాల సభ్యులు ఆందోళనను వ్యక్తపరచారు.

లూమ్‌డింగ్ ప్రమాదం జరిగిన 72 గంటలలోనే ఈ దుర్ఘటన జరగడం విని సభ్యులు విభ్రాంతి చెందారు.

ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ హేంబారువా, స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ యన్. జి. రంగా, శ్రీ మహావీరత్యాగి, శ్రీ యస్. యన్. ద్వివేదీ, చంద్రశేఖర్ మున్నగువారు ఉభయ సభలలోను తమ విచారాన్ని వ్యక్తం చేశారు. నాగా విద్రోహులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## బ్యాంక్ ఛైర్మన్‌కు పదేండ్ల జైలు శిక్ష

### అకోలా లక్ష్మి బ్యాంక్ కుంభకోణం కేసులో: ఒక కాంగ్రెస్ శాసనసభ్యునితోసహా మరికొందరు నిందితులకు గూడా శిక్షలు

అకోలా, ఏప్రిల్ 26

పూర్వపు లక్ష్మీబ్యాంక్ (అకోలా) ఛైర్మన్, సంస్థ మేనేజింగ్ డైరెక్టరు అయిన గోపాల్‌దాస్ బులాకాదాస్ మెహతా అనే అతడికి స్థానికఅడిషనల్ సెషన్స్‌కోర్టు న్యాయమూర్తి యీరోజు పదిసంవత్సరాల కారాగారవాస శిక్ష, ఒక లక్ష రూపాయల జరిమానా విధించారు. జరిమానాచెల్లించకపోతే మరో రెండు సంవత్సరాల శిక్ష అనుభవించవలసి వుంటుందని చెప్పారు.

ఈ బ్యాంక్ కొంతకాలంక్రింద లిక్విడేట్ చేయబడింది. ఈ బ్యాంక్ విధుల కుంభకోణములో యీ గోపాల్‌దాస్ ప్రధాన నిందితుడు.

కుట్ర, అక్రమంగా లాభమూలు చేయడం, అందుకు దాన్యుడవటం అనే అభియోగాల క్రింద యితడికి 5 సంవత్సరాల శిక్ష విధించబడింది.

ఇతడిపై వచ్చిన మరో 61 స్వల్ప అభియోగాలను కూడా కోర్టు ధృవపరిచి ఐ. పి. సి. రెండు సెక్షన్ల పరంగా మొత్తంమీద మరో 4మాసాల శిక్ష వేసింది.

మొత్తం 57 మంది వ్యక్తుల మీద యీ అభియోగం తేలబడింది. వారిలో పదకొండు మందిని కోర్టు విడిచిపుచ్చింది. వీరంతా సమ్మక్కయి గల్లంతు చేసిన మొత్తం 57.93 లక్షల రూపాయలని ప్రాసిక్యూషన్ వారు చెప్పారు.

నిందితులోఒకవ్యక్తి విచారణ ముగియకముందే మరణించాడు. మరోవ్యక్తి (బ్యాంక్ సెక్రటరీ) అప్రూవర్‌గా మారాడు.

బ్యాంక్ ప్రధాన కార్యదర్శి జోషి అనే అతడికి 3 సంవత్సరాలు. సబ్‌మనీమేమూల్ బండ్‌వ్యాన్‌కు 3 సంవత్సరాలు. మనోహరభాయ్ పాటర్‌భాయ్ పటేల్ అనే మహారాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ్యునికి ఒక సంవత్సరం జైలుశిక్ష విధించబడింది.

### అస్సాం రైలు ప్రమాదం

#### దుర్ఘటనలపైదర్యాప్తు

#### ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

అస్సాంలో యీ మధ్య రోజుల్లో జరిగిన రైలు ప్రమాదాలపై దర్యాప్తులో తోడ్పడేందుకు కేంద్ర ప్రభుత్వం హోంశాఖకు చెందిన ఒక సీనియర్ ఉద్యోగిని నియమించిన్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి యీరోజు లోక్‌సభలో ప్రకటించారు.

### సోవియట్ వాగ్గేయకారులు

#### మద్రాసు రాక

మద్రాసు, ఏప్రిల్ 25

ప్రముఖ సోవియట్ వాగ్గేయకారులు పాల్వాష్వెలిడ్జ్, ఎవ్వస్టు లాజరెవ్‌లు భారత్-సోవియట్ సాంస్కృతిక బృందాల మార్పిడి కార్యక్రమాన్ననుసరించి నేడిక్కడకు వచ్చారు. వీరు కలకత్తానుంచి వచ్చారు.

### సెనిగాల్ జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడు భారత్‌రాక

కలకత్తా, ఏప్రిల్ 26

భారతదేశంలో వుండడానికి తాను యింతో సంతోషిస్తానని సెనిగాల్ జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడు లమిన్‌గ్యూయే నేడిక్కడన్నారు. కలకత్తాలో మూడు రోజుల పాటు పర్యటించడానికి యిక్కడకు వచ్చిన సందర్భంగా దండం విమానాశ్రయంలో పత్రికావారితో ప్రసంగిస్తూ తాను పారిస్‌లో వున్నప్పుడు. అధ్యక్షుడు డీగోల్ భారతదేశం పర్యటించవలసిందిగా తనకు చెప్పారనీ, తాను మనుపుకొన్న భారతదేశంలో పర్యటించడానికి సంతోషిస్తున్నానని ఆయన అన్నారు.

### భారత నాల్గవ ప్రణాళికకు సహాయం

#### కోసిగిన్‌తో కాల్ చర్చలు

మాస్కో, ఏప్రిల్ 25

భారతదేశ నాల్గవ సంవత్సర ప్రణాళికకు సోవియట్ సాయంగురించి, తాష్కెంట్ ఒప్పందం అమలు గురించి సోవియట్‌లోని భారత రాయబారి శ్రీ టి. యన్. కాల్ నేడు సోవియట్ ప్రధాని కోసిగిన్‌తో చర్చలు జరిపారు.

భారత్‌కు సోవియట్ ఆహార సరఫరాచేసే విషయమై నేటి సమావేశంలో యెలాంటి చర్చలూ జరగలేదని వారు అన్నారు. ఒక మాసంలో భారత ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సోవియట్ పర్యటనకు వచ్చి నప్పుడు ఈ విషయం చర్చకు రాగలదని వారు అన్నారు.

భారత ప్రణాళిక మంత్రి శ్రీ అశోక్ మెహతా రెండు నెలల్లో సోవియట్‌లో పర్యటించ నున్నారనీ, ప్రస్తుత సమావేశం అన్నహాళ్లో ఒక భాగమేనని కూడా వారు చెప్పారు.

శ్రీ కాల్ ఢిల్లీనుండి తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా తాష్కెంట్ ఒప్పందం ప్రగతిని గురించి కూడా ఆయన కోసిగిన్‌కు తెలిపారని వీరు చెప్పారు.

### బీహార్‌లో 20 వేల మంది విద్యుత్ శాఖ ఉద్యోగుల సమ్మె

#### జూన్ 10 నుండి

పాట్నా, ఏప్రిల్ 25

తగినంత బోనసు యివ్వాలని, వారానికి 36 గంటలు మాత్రమే పనిచేయించాలనీ, ఉద్యోగుల ప్రావిడెంట్‌ఫండ్ చట్టంక్రింద, అందరికీ సదుపాయాలు కల్పించాలనీ, ఉచితంగా యిళ్ళు, విద్యుత్ సదుపాయాలు కల్పించాలని డిమాండ్‌చేస్తూ 20 వేలమంది బీహార్ రాష్ట్ర విద్యుత్‌బోర్డు ఉద్యోగులు జూన్‌నెల 10 నుండి రాష్ట్రవ్యాప్త సమ్మెను ప్రారంభించ నున్నారు.

బీహార్‌రాష్ట్ర విద్యుత్ సరఫరా కార్మికుల జనరల్ కౌన్సిల్, నిన్న యిక్కడ జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం చేసింది.

## తాష్కెంట్ నగరంలో తీవ్రమైన భూకంపం

### అపారనష్టం జరిగినట్లు తొలివార్తలు: ప్రమాదస్థలానికి కోసిగిన్ ప్రభృతుల పయనం

మాస్కో, ఏప్రిల్ 26నుడు. యితర చర్యలు తీసుకొనేటందుకు, సోవియట్ ఉజ్బెక్ రిపబ్లిక్ రాజధాని తాష్కెంట్‌లో యీరోజు తెల్లవారుఝామున 5.23 గంటలకు పెద్ద భూకంపం సంభవించింది.

ఆస్తినష్టం, జననష్టం భారీగా జరిగిందనే వార్త యిక్కడకు చేరిన, కొద్దిసేపటికే సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్, కమ్యూనిస్టుపార్టీ నాయకులు లియోనిడ్ బ్రెజ్నెవ్ ఒక ప్రత్యేక విమానంలో హుటాహుటిని తాష్కెంట్‌కు బయలుదేరి వెళ్ళారు.

నలుగురువ్యక్తులు మరణించినట్టు, మరో 150 మంది క్షతగాత్రులై ఆసుపత్రుల్లో చేర్చబడినట్లు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

అత్యంత పురాతనమైన, చరిత్ర ప్రసిద్ధమైన యీ ఆసియా నగరంలోని అనేక భవనాలు, ఆసుపత్రులు. పెద్ద ఫ్యాక్టరీలు కూలిపోయినట్లు తొలివార్తలు తెలుపుతున్నవి.

ఈ ప్రమాదం ఫలితంగా నష్టపడినవారికి సహాయ కార్యక్రమం అమలు జరిపేందుకు రిపబ్లిక్ ప్రభుత్వం డిప్యూటీ ప్రధాని, నిర్మాణాల విభాగం అధిపతి ఇగ్నెటిఎరికోవ్ అధ్యక్షతన ఒక ప్రత్యేక కమిషన్‌ను నియమించింది.

### విజయవాడఉష్ణోగ్రత

విజయవాడ, ఏప్రిల్ 26

విజయవాడలో మంగళవారంనాడు ఉష్ణోగ్రత 106° డిగ్రీలు వున్నది.

### మెదక్ సమీపంలో దొంగరవాణా బియ్యం పట్టివేత

హైదరాబాద్, ఏప్రిల్ 25

మెదక్ జిల్లాలో సరిహద్దు గ్రామమైన హోమానగరంనుంచి మైసూరుకుదొంతవంగా 9మంది చేరవేస్తున్న 390 క్వింటాలుల బియ్యాన్ని నేర నిరోధకశాఖవారు గత శుక్రవారంనాడు స్వాధీనం చేసుకొన్నారని నేడక్కడివ అలస్యంగా అందిన సమాచారం తెలియజేస్తున్నది.

తదనంతరం ఆ వ్యక్తులను నేర పరిశోధక దారు అరెస్టు చేశారు.

### సంయుక్త సమాలోచనల పథకంపట్ల శ్రీ వాసవదా హర్షం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

కేంద్రప్రభుత్వానికి, దాని ఉద్యోగులకు మధ్యనున్నవివాదాలనుసామరస్యపూర్వకంగా పరిష్కరించుకొనేందుకు, సంయుక్త సమాలోచన పథకాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యిచ్చిన ప్రకటనకు భారత రైల్వేమెన్. నేషనల్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ యస్. అర్. వాసవదా నేడు హర్షం ప్రకటించారు. ఈ ప్రకటనను కేంద్ర ప్రభుత్వోద్యోగులు హరింపగలరని ఆయన అన్నారు.

## అస్సాం రైలు ప్రేలుళ్లకు విదేశీ బాంబులు కారణం

### ప్రాథమిక దర్యాప్తు జరిపిన కేంద్రమంత్రి వెల్లడి

కలకత్తా, ఏప్రిల్ 25

లుండింగ్. దీపూలలో గొప్ప ప్రేలుడు శక్తిగల విదేశీ బాంబులు ప్రయోగింపబడినట్లు నిపుణులు చెప్తున్నారని నేడు రైల్వేల సహాయమంత్రి శ్రీ రామసుభాగ్‌సింగ్ పత్రికా విలేకరులతో అన్నారు.

ఏప్రిల్ 20, 23 తేదీలలో అస్సేషన్లలో నిలచిన రైలు బళ్ళలో జరిగిన ప్రేలుళ్ళ గురించి ప్రాథమిక వివరణలై ఈశాన్య సరిహద్దు రైల్వేలోని లుండింగ్, దిపూలకు వెళ్ళి తిరిగి వస్తూన్న సహాయ మంత్రి రథ్ రథ్ విమానాశ్రయంలో విలేకరులను కలుసుకున్నారు.

దిపూలో దాంబు ప్రేలిన చోటికి సూదుగజాల లోపునున్న ఘటనలు దెబ్బతిన్నాయని, ఇది యుద్ధంకన్న దీటైనదగైన దుర్ఘటన అని ఆయన అన్నారు.

తాము గౌహాతినుంచి బయలుదేరేముందు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో ఫోన్‌మీద మాట్లాడినట్లు ఆయన చెప్పారు.

ఆ బాంబు రెక్కడినుంచి వచ్చిన దీ ఇంకా తేలలేదన్నారు. ఆచూటీ తీయడానికి ప్రయత్నాలు జరుపుతున్నారు.

ఆ ప్రాంతం ప్రజలు, ముఖ్యంగా రైల్వే పనివారు పంచి ధైర్యంగా పుంకకం తన కెంతో ఆనందం కలిగించిం ఎన్నారు.

రైల్వే సంబంధాలు లేపండా చేసి. ఆ ప్రాంత ప్రజలలో గంద్రగోళం కలిగించడం ఆ ప్రేలుళ్ళ ప్రధేశంలు వుంటుందను కొంటానని, ప్రజలు ధైర్యంగానే వున్నారనీ, ఆ ప్రేలుళ్ళ అనంతరం టూటా ప్రయాణీకుల సంఖ్య తగ్గనే లేదని ఆయన అన్నారు.

### రిపబ్లికన్ ఫోర్జ్‌ని బిల్లాలకు కట్టుబెట్టకుండా నిరోధించేందుకు ప్రత్యక్ష కార్యాచరణ

#### ప్రాగాటూల్స్ కార్పొరేషన్ ఉద్యోగుల యూనియన్ నిర్ణయం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 25

రిపబ్లికన్ ఫోర్జ్ పరిశ్రమను బిల్లాకు కట్టబెట్టజూస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలకు వ్యతిరేకంగా తాము నిరవధికంగా ప్రత్యక్ష కార్యాచరణకు దిగగలమని ప్రాగాటూల్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ సర్వసభ్య సమావేశం నిన్న యిక్కడ తీర్మానించింది.

ఈ సమావేశానికి శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

రిపబ్లికన్‌ఫోర్జ్ పరిశ్రమను ప్రాగాసంస్థకు అప్పగించి జాతీయ ప్రయోజనాలను అనుగుణంగా దానిని ప్రభుత్వ పరిశ్రమగా పెంపు చేయాలని సమావేశం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ పరిశ్రమను బిల్లాల ఆల్సిస్ కంపెనీకి దత్తంచేసేందుకు సిద్ధ జరుగుతున్నదని యీ సమావేశం రాష్ట్ర ప్రజలను, ప్రజాస్వామికవాదులను హెచ్చరించింది.

పోర్జ్ పరిశ్రమను నిర్వహించడానికి అవసరమైన శక్తిసామర్థ్యాలు, నైపుణ్యం ప్రాగా కార్పొరేషన్‌కు గలవనియీ సమావేశం తెలియజేసింది.

#### బిల్లాల గుత్తాధిపత్యం

రాష్ట్ర పరిశ్రమలను బిల్లాలకు కట్టబెట్టే రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని యూనియన్ అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరెడ్డి బహిరంగా విమర్శించారు. ఆంధ్ర పారిశ్రామిక వ్యవస్థను బిల్లా సంస్థలు తమ కబంధ హస్తాల్లో బిగించివేస్తున్నవని చెబుతూ, హైద్రాబాద్‌లోని ఆల్సిస్, అప్‌జెస్టాన్, పరిశ్రమలనూ, సిర్ పూర్‌లోని కాగితం, సిమెంటు మిల్లులనూ స్వాధీనం చేసుకొనేప్రభుత్వమే నిర్వహించాలని ఆయన కోరారు.

రిపబ్లికన్ పోర్జ్‌వంటి కీలక పరిశ్రమను గుత్తపెట్టబడిదారీ బిల్లా కంపెనీకి అప్పగించడాన్ని ప్రతిపక్షం చేయడమను, రాష్ట్రంలోని వివిధ రాజకీయ పక్షాలు, కార్మిక సంస్థలు కలసికట్టుగా కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### ముఖ్యమంత్రిపద్దరు కార్మిక నాయకుల రాయబారం

హైదరాబాద్ ఏప్రిల్ 26

రిపబ్లిక్ పోర్జ్ కంపెనిని బిల్లాలకు అప్పగించి పెద్దరాదని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులు ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రిపద్దకు రాయబారం నడిపారు.

ఈ రాయబార వర్గంలో ఏ. పి. టి.యు.సి అధ్యక్షులు శ్రీ ముద్దమ్ మొహిద్దీన్, ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణరెడ్డి: కార్యదర్శులో ఒకరైన శ్రీ భోగభట్ల సత్యనారాయణ ప్రభృతులు వున్నారు.

సింగరేణి గనుల ప్రాంతంలో ఐ. ఎన్. టి. యు. సి. మరో దుంతగాల గురించి గూడా వారు ముఖ్యమంత్రికి వివరించారు.

ప్రతినిధివర్గం నివేదించిన అంశాలను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించగలదని ముఖ్యమంత్రి వారికి సమాధానం యిచ్చారు.

(పి. వి.)

రెండు ఉత్తమ సాంఘిక నాటకాలు

రవి ఆర్టు థియేటర్సు (రిజిష్టర్డు) విజయవాడ వారి

రక్తకన్నీరు | కలికాలం

నటవర్గం: శ్రీ నాగభూషణం, శ్రీమతి సీత అండ్ పార్టీ

| | |
|---|---|
| 27-4-66 సత్తెనపల్లి | 3-5-66 నాగరకర్నూలు |
| 28-4-66 పామూరు | 4-5-66 కొల్లాపురం |
| 29-4-66 ప్రొద్దుటూరు | 5-5-66 కొత్తకోట |
| 30-4-66 మద్దికెర | 21-5-66 అనకాపల్లి |
| 1-5-66 ఎమ్మిగనూరు | 22-5-66 యలమంచిలి |
| 2-5-66 గద్వాల | 24-5-66 కాశీనగర్ |

25-5-66 బరంపురం

అనంతపురం' అనపర్తి, తుని, విశాఖపట్టణం కేంద్రాల తేదీలపై నిరీక్షించండి

వివరములకు:

చిరునామా: రవి ఆర్టు థియేటర్స్ గోపాలరెడ్డిరోడ్, విజయవాడ-2

విశాలాంధ్ర

# మాటల్లో గాంభీర్యం చేతల్లో దిగజారుడు

రసాయనిక ఎరువుల ఒప్పందాన్ని సమర్థించుకుంటూ ప్రధాని ఇందిరా గాంధి పత్రికా గోష్ఠిలోనూ, రేడియో ప్రసంగంలోనూ చెప్పిన మాటలన్నీ, ప్రభుత్వ లొంగుబాటు విధానాన్ని సమర్థించుకోవటానికి ఆమె చేస్తున్నయత్నం మాత్రమే.

ప్రధాని చెప్పిన విషయాల కంటె, చెప్పకుండా పదలివేసిన విషయాలు చాలా ఉన్నాయి. అవి చాలా ముఖ్యమైనవి కూడా.

అమెరికా షరతులన్నిటికీ అంగీకరించిన పిమ్మటకూడా దేశంలోని రసాయనిక ఎరువుల ఉత్పత్తి మూడింట రెండువంతులు ప్రభుత్వ రంగంలోనే ఉంటుందనీ, కనుక మన మూలవిధానాల కేమీ భంగంరాదని ఆమె వాదన.

మూడింట ఒక వంతు అమెరికా దయాధర్మాలపై ఆధారపడే విధంగా, రసాయనిక ఎరువుల పరిశ్రమను నిర్మించుకోవడంలోని ప్రమాదం సామాన్యమైనది కాదు.

ప్రభుత్వ రంగంలో ఉత్పత్తి పంపకం, ప్రస్తుతం వలెనే అసంతృప్తికరంగా కొనసాగుతుంటే మూడింట ఒక వంతు అమెరికన్ పెట్టుబడిదారుల స్వేచ్ఛాదోపిడీకి వదలివేస్తే, ఆ సంతృప్తి అంతటితో ఆగుతుందనే నమ్మకం మేముంది?

ప్రభుత్వ రంగంలోనే, విదేశీ, స్వదేశీ ప్రయివేటు పెట్టుబడిదారుల ఏజెంట్లుఎందరోఉన్నారుఉత్పత్తిలో జాప్యంకలిగించటానికి వారు ఎన్నో ప్రయత్నాలుచేస్తున్నారు. కనుక ఈ పోటీలో ప్రభుత్వరంగం బలహీనపడి, ఉత్పత్తిపంపిణీలలో సగానికి నగం అమెరికన్ ప్రయివేటు పెట్టుబడిదారులకు దఖలుపడితే ఆశ్చర్యం లేదు.

ప్రపంచ బ్యాంకు విధించిన షరతులు ఇంకా చాలా ఉన్నాయి. వాటిని ప్రభుత్వం అంగీకరించనూ లేదు నిరాకరించనూలేదు. అంతిమ నిర్ణయం అశోక్ మెహతాకు వదలివేయబడ్డది.

రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలకు ముడిపదార్థంగా నాఫ్తా ఉపయోగపడుతుంది. ఇది మన దేశంలో పుష్కలంగాఉన్నది. ఐతే దానిని వాడటానికి అమెరికన్లు ఇష్టపడటంలేదు. పర్షియన్ సింధుశాఖ నుండి ద్రవరూపంలో అమ్మోనియాను దిగుమతి చేసుకోనివ్వాలని ప్రపంచ బ్యాంకు షరతు.

మన దేశంలోని నాఫ్తా అంతా వ్యధాకాపలసిందే నన్నమాట.

ద్రవరూపంలో అమ్మోనియాను దిగుమతి చేసుకోవటం ఎందుకో తెలియదు. నిజానికి రసాయనిక ఎరువులతయారీలోదానికంత ప్రాధాన్యం లేదు. పోనీ ఉందనుకున్నా దిగుమతి చేసుకోనక్కర లేదు. ఏమంటే ఆ పదార్థాన్నిమన దేశంలోనే తయారుచేసే సాంకేతిక పరిజ్ఞానం అమెరికన్లకు లేదా? భారత ప్రభుత్వం ఇటీలోతో ఈ విషయమై ఇటీవలనే ఒకఒప్పందం చేసుకొన్నదని, ద్రవరూపంలో అమ్మోనియామనదేశంలోతయారు చేసేందుకు ఇటలీ కంపెనీ అంగీకరించిందని వార్త వెలువడ్డది. మరి ఆ ఒప్పందం ఏమైనట్లు? పర్షియన్ సింధుశాఖనుండిదిగుమతి ఎందుకు?

దిగుమతులను ఇలా పెంచుకుపోతున్న కొద్దీ విదేశీ వ్యాపారం మన్ను పెరుగుతున్నది. నాలుగో ప్రణాళికలో నాలుగేండ్ల కోట్ల విదేశీ మారకం అనుకరణమవుతుంది. మొదట అనుకోగా ఇప్పుడది 4700 కోట్లు అయింది.

అంతేగాదు; తాము ఉత్పత్తి చేసే ఎరువుల్లో 30శాతం మాత్రమే ఒక నిర్ణీత ధరకు యీ ఫ్యాక్టరీలు ప్రభుత్వానికి అమ్ముతాయి. మిగతా సరుకును తమకు నచ్చిన ధరకు తమకు నచ్చిన వ్యక్తులకు, కంపెనీలకు, అమ్ముతాయి. అలా అమ్మేప్రాంతాల్లోప్రభుత్వరంగంలో తయారయ్యే ఎరువులు ప్రవేశించరాదు. అనగా భారతదేశంలో, కొన్ని దీవులు ఏర్పడతాయన్న మాట. ఆ దీవులలో, రసాయనిక ఎరువుల వ్యాపారం అంతా అమెరికన్లదే. భారత ప్రభుత్వానికి అందులో ప్రవేశంలేదు.

ఇది ఆర్థిక వలసవిధానానికి సమానా కాకపోతే మరేమిటి?

ప్రధాన మంత్రి కార్యదర్శి శ్రీ ధూ ఇటీవల మాట్లాడుతూ, రసాయనిక ఎరువుల విషయంలోనే గాక ఇతర పరిశ్రమల విషయంలో కూడా అమెరికన్లకు మెజారిటీ షేరులు లివ్వటానికి ప్రభుత్వం అంగీకరించింది అన్నారు. అయితే ఆ పరిశ్రమల పేరేమో చెప్పలేదు.

ఈ విషయమై ప్రధాని ఇందిరా గాంధి, భారత పారిశ్రామిక వేత్తలతో త్వరలో చర్చించనున్నట్లు కూడా వార్త వెలువడ్డది.

ఇలా ఒక్కొక్క అడుగే క్రిందికి దిగజారుతూ, ప్రజాతంత్ర సోషలిస్టు వ్యవస్థ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రధాని గాంధి ప్రకటనచేసి ఏమి లాభం? ఈ ప్రకటనలను ఎవరు నమ్మగలరు? ప్రజలను మభ్యపరచటానికి కాకపోతే ఈ ప్రకటనలు ఎందుకు చేస్తున్నట్లు?

ఈ వ్యవహారంలో ప్రధాని వ్యక్తిగత బాధ్యత కూడా వుంది.

ఈ ఒప్పందంపై మన దేశంలో నాలుగు నెలలుగా చర్చ జరుగుతున్నది. జైపూర్ కాంగ్రెసు మహాసభలో కామరాజ్ ఈఒప్పందాన్ని విమర్శించారు. కాని ఇందిరాగాంధి అనాడు, ఆ తర్వాత పెక్కు సందర్భాలలోనూ ఈ ఒప్పందాన్ని బలపర్చారు.

మంత్రివర్గచర్చలలో శ్రీ సుబ్రహ్మణ్యం, అశోక మెహతాలు, ఏది ఏమైనా ప్రపంచ బ్యాంకు షరతులన్నిటినీఆమోదించవలసిందేననే లొంగుబాటు వైఖరి తీసుకోగా, వారిని ప్రధాన మంత్రి బలపరచింది.

స్వదేశీ పరిశ్రమలను పెంపు చేసుకోడం ద్వారా, దిగుమతుల బెడద తగ్గించుకో వచ్చునని వాదిస్తున్న శ్రీ టి. యన్. సింగు వంటి వారి వాదనను ప్రధాని త్రోసిపుచ్చింది.

దిగుమతులను పీలైనంత పెంచాలనేది అమెరికన్ల షరతు. భారతీయపరిశ్రమలను పెరగకుండా అడ్డుకునేందుకు వారు అవలంబిస్తున్న ఎత్తుగడల్లో ఇది ఒకటి. ఈ ఒత్తిడిని నిరాకరించటానికి బదులు, ప్రధాని ప్రోత్సహంతో, అశోక్ మెహతా, ఈ షరతును ఆమోదిస్తున్నాడు. దిగుమతుల ఖర్చులు చెల్లించేందుకు అమెరికా 15 లక్షల డాలర్లు అప్పు ఇస్తే వారు కోరిన దిగుమతి సడలింపులన్నిటికీ అంగీకరించటానికి శ్రీ మెహతా సంసిద్ధత వెలిబుచ్చుతున్నారు.

ఇంచుమించు భారతీయ పరిశ్రమలు మూలపడతాయి. స్వయం సహాయక సూత్రం ధ్వంసమవుతుంది. అప్పులు పెరుగుతాయి, పరాధీనత హెచ్చుతుంది.



## దేశాన్ని కాపాడిన 'పద్మశ్రీ'

1965 ఆగస్టు మొదటివారంలో కాశ్మీరులోకి పాకిస్తాన్ దొంగచాటుగా ఎంపిన సాయుధ మూకను గురించిన వర్తమానాన్ని మొట్టమొదట మన ప్రభుత్వాధికారులకు అందజేసిన పేదరైతు శ్రీమహ్మద్ దిన్‌జగన్.

ఆయన కాశ్మీరులో మారుమూలవున్న భర్యాసీ గ్రామస్థుడు. ఆయన తన గొర్రెలను బర్రెలను మేపుకొంటూ పచ్చిక బయళ్ళలో నున్న సందర్భంలో పాక్ సాయుధమూక వచ్చి, తమకు సిగరెట్లు తెచ్చి పెట్టవలసిందని, భారత సైనికుల ఉనికి వివరాలను తెలుపవలసిందని, అందుకుతాము ప్రతిఫలం ముట్టజెప్పగలమని ఏవేవో ఆశలు చూపారు.

కాని, మహమ్మద్ దిన్‌జగన్ పాక్ విద్రోహులను గట్టి నమ్మకం కలిగించి వారి వద్దనుంచి బయలుదేరి, సరాసరి ప్రభుత్వాధికారులవద్దకు వచ్చిదుష్చర్యక్రమూకను గురించిన వివరాలు అందజేశారు.

ఆయన చేసిన అమోఘమైన దేశసేవకు భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' బిరుదులో ఆయనను ఏప్రిల్ 20వ తేదీన సత్కరించింది.

# స్వయంసహాయకత్వానికిసమాధి

## భారతప్రధాని పత్రికావిలేకరులసభపైఒకసమీక్ష

నయాపైసల విధాన విషఫలాన్ని మింగించే బందుకు శ్రీమతి ఇందిరాగాంధి భారత దేశానికి తియ్యటి కబుర్లు చెప్పున్నారా? ప్రధాన మంత్రి మొదటి పత్రికా విలేకరుల సభలో మూర్చుస్సు 35 నిమిషాలూ విలేకరుల మెదడులలో ఈ ప్రశ్న తలఎత్తుతూనే వుంది.

ఏప్రిల్ 19 న జరిగిన పత్రికా విలేకరుల సభలో ఆమె చెప్పిన కొత్తవివరాలేమీలేవు. పాత, కొత్త విధానాలు ఏ ఒక్క దానిమీదా ఆమె ఒక్కమాట అడలేదు.

విధాన సమస్యలమీద, ముఖ్యంగా నూతన విధానాలను గురించి ప్రశ్నలు వేయవలదని ప్రధాని మొదటనే మనవి పెట్టారు. పార్లమెంటు సమావేశం జరుగుతుండగా బయట ఏదన్నా విధాన ప్రకటన జరుగుతే పార్లమెంటులో సాగలాగుతారని ఆమె భయపడ్డారు.

విలేకరుల ఇబ్బందులను ప్రశ్నల రేషనింగ్ ఒకటి రోజయింది. ప్రధాన సహచరోద్యోగి ఒక్కొక్క విలేకరికి రెండేసి ప్రశ్నలను పరిమితి పెట్టారు. ప్రధాని మరికాస్త స్వబుద్ధి నుపయోగించి దానిని ఒకటిమాత్రమే చేశారు.

వెంటబడి వసే చిక్కు ప్రశ్నల నుంచి తప్పించుకొనేటందు కది మంచి మార్గం అయింది. ఎరువుల ఒప్పందం గురించి ఆమె చేసిన ప్రకటనలలోని అసంబద్ధతను ఒక విలేకరి చూపించి నొక్కి అడిగేసరికి 'మనిషికో ప్రశ్న'అనేసూత్రంతో ఆయన నోటికి చక్కగా తాళం తగిలిందనిపించింది.

లాస్టెండ్ భాషనను పునరుద్ధరించాలనే కోరికను తెలిపి, భారత పాకిస్తాన్ నాయకుల మధ్య మంత్రులస్థాయిలో సమావేశం జరిగే అవకాశం వుందన్నప్పుడు మాత్రమే ఆమె కాస్త స్వతంత్ర తను కనబరిచారు.

తప్పు అనుకోకపోతే - మిగిలిరిదంతాపట్టి దబ్బాకొట్టుడు అనాలి. ప్రభుత్వం ప్రకటించిన విధానాలు దేనినీ అభివృద్ధి నిరోధక మార్గానికి పట్టించడం లేదని వట్టి మాటలచేత్తే ఎవ్వరూ నమ్మరనే విషయం ఆమెకు తెలిసినట్లులేదు.

భారతదేశపు ప్రైవేట్‌పరిశ్రమలలో విదేశీ సన్నదులను మెజార్టీ వాటాలుండరాదని పారిశ్రామిక విధాన తీర్మానంలో ఎక్కడుందేం? అని శ్రీమతి గాంధి పదేపదే ప్రశ్నించారు.

పారిశ్రామిక విధాన తీర్మానంలోని అనేక అంశాలను ప్రభుత్వం అతిక్రమిస్తూంది. ఉదాహరణకు - ఇనుము, ఉక్కు పరిశ్రమలు పూర్తిగా ప్రభుత్వ రంగంలో వుండవలసి వున్నా ఉక్కు ఇనుము కర్మాగారాలను ప్రైవేట్ వ్యక్తులు నిర్మించేటందుకు అనుమతి నిస్తూ ప్రభుత్వం వదకొంటు చైనా న్యూస్ నిచ్చింది. అదే విధంగా బొగ్గు, లిగ్నైట్, నూనె శుద్ధి, భారీ విద్యుత్పరికరాల విషయంలో కూడా జరిగింది.

అయితే అవి చెడుపనా మాత్రమే.ఇదుగు చున్నాయి. అయితే వానిని సాధారణ మాత్రాస్తున్నారనేదే ఆందోళన. ప్రభుత్వ రంగంలోలాగా మారుగాని, ప్రైవేటు రంగంలోగాని విదేశీసంస్థలు మెజార్టీ వాటాలు కలిగి వుండనిచ్చే విధానం విషయంలో కూడా అంతే.

ఈ మార్పును తీసుకువచ్చడంలో అమెరికను ప్రభుత్వమూ, ప్రపంచ బ్యాంకూ నిర్వహించిన పాత్రను విస్మరించలేము. మన ఆర్థిక విధానాల మీద ప్రపంచ బ్యాంకు తీర్పరితనం చేయడం లేదని శ్రీమతి గాంధి ఎంత చెప్తున్నా ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఒత్తిడికి లొంగుబాటుంది.

భారత దేశం సరిగ్గా వ్యవహరించుతే తప్ప ఇంక సాయం ఇవ్వదోమని అధ్యక్షుడు జాన్సనూ, ప్రపంచబ్యాంకూ స్పష్టం చేశారు. వ్యవహరించడం అనేది వారికి నచ్చడాటు అయ్యేలాగని అర్థం. అలా లేకపోతే అది సరిగ్గా వున్నట్లు కానేకాదు.

ఆ వ్యవహరించేదెట్లా కూడా వారు సంహా ఇస్తారు. ఆ సలహాలు అధికారంగంలో ప్రభుత్వం నిర్ణయించుకొన్న విధానాలకు వ్యతిరేకంగానే వుంటాయి. అది తప్పదు. భారతదేశం ప్రకటించిన విధానాలకు అనుగుణమయిన సలహాలు ప్రపంచ బ్యాంకు ఎప్పుడైనా ఇచ్చినట్లు ఒక్క ఉదాహరణ ఇవ్వగలరా, ఎవ్వరయినా.

శ్రీమతి గాంధి వాషింగ్టనులో వుండగా పి. ఎల్ 480 ఆహార ఒడంబడికను భారతదేశానికి పంపేటందుకు అనుమతించమని అధ్యక్షుడు జాన్సను కోరినప్పుడు అమెరికను కాంగ్రెసుచేసిన తీర్మానాన్ని గమనిస్తే అమెరికా సాయానికి షరతులులేవంటూ ప్రధాని చేసిన ప్రకటనలోని అమాయకత్వం బయటపడిపోయింది.

తీర్మానంలోనిముఖ్యమైనవి ఇవి: ఈదేశం యొక్క అత్యధిక వ్యవసాయిక సంపదను అత్యధికోత్పత్తిగావించగలరంగా, అమెరికా విదేశాంగ విధానాన్ని ఇంకా ముందుకు తీసుకుపోవునట్లుగా వినియోగించాలనేది అమెరికను

## శ్రీ పి. వి. పరకాల్

వివరణం అని కాంగ్రెసు స్పష్టంగా ప్రకటించినప్రకారం..."

అమెరికాలో వున్నప్పుడు శ్రీమతి గాంధి "వైనాను నిలపరించాలి" అంటూ మాట్లాడేవు. అమెరికా విదేశాంగ విధానాన్ని ఇంకా ముందుకు తీసుకుపోయేటందుకేనా, ఆమె ఆ మాటలాడింది? నియత్నామ్‌లో శాంతి నెలకొల్పాలని అధ్యక్షుడు జాన్సన్ మనస్ఫూర్తిగా కోరుకున్నదానికంటా కూడా అటువంటిదే అయిపుంటుంది.

శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానిగా ఎన్నిక అయాక నేటివరకు వియత్నాం విషయంలో మన విధానం ఏమిటో ఆమె స్పష్ట ప్రకటన చేయనేలేదు. ఏమంటే - నియత్నామ్‌లో అమెరికా చర్యలను గురించి భారత ప్రభుత్వం ఏమీ అనదు. అధ్యక్షుడు జాన్సన్ చేసిన పని ఏదన్నాభారతప్రభుత్వవిధానానికి అనుగుణంగా వున్నప్పుడు మాత్రం వాని సమర్థిస్తుంది - అంటూ అమెరికా ప్రభుత్వంలో మాట ఇచ్చి చేసుకొన్నదాని కిది పరిణామం అయివుంటుంది.

ఇంక, ప్రస్తుతం జోరెత్తుచున్నదాని ఆరోపణమేమంటా అమెరికాలో పర్యటిస్తున్నాడు. మరో దాన్నో సమీక్షించేటానికి వెళ్ళాడు. ఆయన ప్రసంగ ధ్యాసు ఆ దేశాల సమస్యలనే అరోపణమేమంటా అంత హడావిడిగా ఎత్తిచూపి వెళ్ళేను.

దిగుమతులు సరేగాగ జరుగనివ్వటంలో, చేపలలో కాలుష్యాన్ని నిర్మూలించటంలో, కొత్త పరిశ్రమలకైనా లైసెన్సు లివ్వటంలో నిలువటంలో. వ్యవహారాన్ని పరిశ్రమగా మార్చడంలో భారత ప్రభుత్వం ఎంతవరకు ముందుకు పోగలదో ఎవరికీ అంతుపట్టనివిధంగా చేశారు.

అనేక 'సలహాదారీ' సంస్థలలో ఎంత మంచివారో అమెరికను నిపుణులు ఇకనుంచి దిగుతారు. గ్రామీణ ప్రదేశాలమీద, పరిశ్రమలకు లైసెన్సు లివ్వటం గురించి, దిగుమతులను ప్రత్యామ్నాయాలు సూచించే టందుకు, సాంకేతిక విద్య గురించి, వ్యవసాయాభివృద్ధి గురించి. పరిశోధన క్రమం గురించి, ఇంకా ఇంకా అనేకమంబయిన అదేమాదిరి ప్రాజెక్టులగూర్చి వారు సలహా లిస్తారు. చేపలు పట్టుకోడానికి కూడా అమెరికను సంహాదారులు మన కవసర మయ్యేటట్లుంది!

అమెరికను లెంతవిశాలమిస్తారో దాని మీద మనం స్వయంసహాయం అభావపడి వుంటుందని శ్రీమతి గాంధీ అనడం ఎంతో హాస్యం కలిగించింది. తర్వాత పుచ్చుకోవలసిన అవసరం లేకుండా ఇప్పుడే ఎక్కువగా తీసేసుకోవాలట.

ఇటీవల సెక్రటేరియట్‌లో స్వయం సహాయం గురించి ఆర్భాటే వినబడ్డంలేదు. స్వయం సహాయానికై సర్వాత్మనా ప్రయత్నించాలన్నమాట పదవి ప్రభుత్వం "దాల్ జిందాబాద్" అన్న నినాదం ఎత్తుకొన్నదని అందరికీ అర్థమయి పోయివుంటుంది.

(న్యూఏజ్ నుంచి)

## వాషింగ్టన్‌లో అశోక్ మెహతా చర్చలు

వాషింగ్టన్ ఏప్రిల్ 2[illegible]

"వివిధ రంగాలలో భారతదేశాభివృద్ధిని గురించి, మేమేం చేస్తున్నాం, మేమేం చేయాలని వరకాలు వేస్తున్నాం" అనే అంశానికి సంబంధించిన విషయాలను గురించి చర్చలు జరిపానని భారత ప్లానింగ్ శాఖ మంత్రి శ్రీ అశోక్ మెహతా సోమవారం సాయంత్రం అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్, ఆర్థిక వ్యవహారాల సహాయ కార్యదర్శి థామస్ మేన్‌లో చర్చలు జరిపిన అనంతర పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

భారత దేశాభివృద్ధికి విదేశీ ఆర్థిక సహాయంపై అమెరికా అధికారులతోనూ, ప్రపంచ బ్యాంకు అధికారులతోనూ చర్చలు జరిపే నిమిత్తం గతవారం శ్రీ అశోక మెహతా వాషింగ్టన్‌కు వచ్చారు. అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్‌తో ఒక గంట పాటు, మేన్‌తో 50 నిముషాలపాటు శ్రీ మెహతాచర్చలుజరిపారు. తిరిగి డీన్‌రస్క్‌తో మే 4 న చర్చలు జరుపుతానని ఆయన తెల్పారు.

బ్రహ్మపుత్రా లోయను అభివృద్ధి పరచడంలో భారత - పాక్ దేశాలు సహకరించుకునేటట్లు ప్రపంచబ్యాంకు ప్రోత్సాహించి ఒత్తిడి తీసుకువచ్చిన విధానాలను గురించి అడిగినప్పుడు శ్రీ మెహతా చెప్పారు. ఉభయ దేశాలమధ్య సహకారాన్ని గురించి సాధారణ చర్చలు జరిగాయని అంతేగాని ఒక ప్రత్యేక పథకాన్ని గురించి చర్చించలేదని అన్నారు. పథకం నిర్వహణలో సహకారానికి పాకిస్తాన్ సంసిద్ధమేనే, భారతదేశం అలాంటి సహకారానికి పిల్లప్పుడూ స్వాగతం చెబుతుందని తాను ప్రపంచ బ్యాంకు అధ్యక్షునికి తెల్పానని శ్రీ మెహతా అన్నారు.

ఈ సంయుక్త పథకాలకు అవసరమైన విదేశీ సహాయం భారతదేశానికి గాని, పాకిస్తాన్‌కు గాని లభ్యం కావటం కష్టం అనే అభిప్రాయాన్ని శ్రీ మెహతా వ్యక్తంచేశారు. ఉభయదేశాలు వందపర్ల ప్రణాళికల నిర్వహణకై విదేశీ ఆర్థిక సహాయాన్ని కోరుతున్న దృష్ట్యా ఇది అసాధ్యమని అయన భావించినట్లు తెలుస్తున్నది. సమిష్టివనరులకు అవసరమైన చెప్పడానికి అయన నిరాకరించారు. నిర్దిష్ట ప్రతిపాదనలు వెలువడేంత వరకు ఎంతకబ్బు అవసరమో నేను చెప్పజాలను అని ఆయన అన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు, భారతదేశానికి ఎంత విదేశీ మారకద్రవ్యం అవసరమో చెప్పజాలనని ఆయన అన్నారు. అందుకు సంబంధించిన సమాచారాన్ని ప్రపంచ బ్యాంకుకు అందజేశామని, బ్యాంకు నిపుణులు ఈ అంశాలను పరిశీలించవలసి వుందని ఆయన చెప్పారు.

అమెరికా భారతదేశానికిగాని, మరే ఇతర దేశానికిగాని చేసే సైనిక సహాయాన్ని గురించి తాను చర్చలు జరుపలేదని ఆయన అన్నారు.

భారతదేశానికి ఎంతమొత్తం విదేశీమారక ద్రవ్యం అవసరం అనే విషయంపై భారత ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు ఏకీభవిస్తామో లేదో చెప్పజాలనని శ్రీ మెహతా అన్నారు.

అందనలు పూర్తయితే, ధనసేకరణకు గల ఆధారాలను గురించి చర్చలు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు.

మెట్రో లో భారతదేశానికి జరుగుతున్న ఏత్తనాలను సమీక్ష చేయగలదని డీన్‌రస్క్ తనతో చెప్పారని శ్రీ మెహతా అన్నారు.

## కడెం ప్రాజెక్టు రైతుల సభపై 'ఎ. సి.' దాడి

### అదిలాబాద్ జిల్లా ప్రజలను తనపైకి రెచ్చగొట్టే యత్నమని మంత్రి ఆరోపణ

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 25

అదిలాబాద్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు ఆయకట్టు దారులు, గోదావరి జలాలను తరలించటంపై ఇటీవల చేసిన తీర్మానం పూర్తిగా ముఠా రాజకీయాల కారణంగానే జరిగిందని రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడిక్కడి పత్రికా విలేకరులతో అన్నారు.

ఈ సమస్యపై ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు (శ్రీ తిమ్మారెడ్డి తీసుకున్న వైఖరిని విమర్శిస్తూ "ఈ విధమైన చౌక తరహా పద్ధతుల్లో ఆయన నారు వ్యతిరేకంగా అదిలాబాద్ జిల్లాప్రజలను రెచ్చగొట్టలేరు" అని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

గోదావరి జలాల మళ్ళింపు, పూర్తిగా మానవతా దృష్టితో. గోదావరి దెబ్బలోని పంటలను రక్షించేందుకు ముఖ్యంగా లక్షల టన్నుల ఆహార ధాన్యాన్ని ప్రజలు కలిగించే మధ్యపగోదావరిజిల్లాలోని పంటలు ఎండిపోకుండా చూచేందుకు' జరిగిందని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు.

కడెం ప్రాజెక్టుక్రింద ఆయకట్టు పూర్తిగా అభివృద్ధి చేయబడని కారణంగా ఆయకట్టు దారుల ప్రయోజనాలు భంగం కల్గదని ఆయన అన్నారు. ఆయకట్టు అభివృద్ధికాని కారణంగా సాధారణ చర్చలు జరిగాయని అంతేగాని ఒక ప్రత్యేక పథకాన్ని గురించి చర్చించలేదని అన్నారు. పథకం నిర్వహణలో సహకారానికి పాకిస్తాన్ సంసిద్ధమేనే, భారతదేశం అలాంటి సహకారానికి పిల్లప్పుడూ స్వాగతం చెబుతుందని తాను ప్రపంచ బ్యాంకు అధ్యక్షునికి తెల్పానని శ్రీ మెహతా అన్నారు.

ఈ సంయుక్త పథకాలకు అవసరమైన విదేశీ సహాయం భారతదేశానికి గాని, పాకిస్తాన్‌కు గాని లభ్యం కావటం కష్టం అనే అభిప్రాయాన్ని శ్రీ మెహతా వ్యక్తంచేశారు. ఉభయదేశాలు వందపర్ల ప్రణాళికల నిర్వహణకై విదేశీ ఆర్థిక సహాయాన్ని కోరుతున్న దృష్ట్యా ఇది అసాధ్యమని అయన భావించినట్లు తెలుస్తున్నది. సమిష్టివనరులకు అవసరమో చెప్పడానికి అయన నిరాకరించారు. నిర్దిష్ట ప్రతిపాదనలు వెలువడేంత వరకు ఎంతకబ్బు అవసరమో నేను చెప్పజాలను అని ఆయన అన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు, భారతదేశానికి ఎంత విదేశీ మారకద్రవ్యం అవసరమో చెప్పజాలనని ఆయన అన్నారు. అందుకు సంబంధించిన సమాచారాన్ని ప్రపంచ బ్యాంకుకు అందజేశామని, బ్యాంకు నిపుణులు ఈ అంశాలను పరిశీలించవలసి వుందని ఆయన చెప్పారు.

అమెరికా భారతదేశానికిగాని, మరే ఇతర దేశానికిగాని చేసే సైనిక సహాయాన్ని గురించి తాను చర్చలు జరుపలేదని ఆయన అన్నారు.

భారతదేశానికి ఎంతమొత్తం విదేశీమారక ద్రవ్యం అవసరం అనే విషయంపై భారత ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు ఏకీభవిస్తామో లేదో చెప్పజాలనని శ్రీ మెహతా అన్నారు.

అందనలు పూర్తయితే, ధనసేకరణకు గల ఆధారాలను గురించి చర్చలు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు.

మెట్రో లో భారతదేశానికి జరుగుతున్న ఏత్తనాలను సమీక్ష చేయగలదని డీన్‌రస్క్ తనతో చెప్పారని శ్రీ మెహతా అన్నారు.

## ప్రాంతీయ భాషలలో చట్టాల తర్జుమా

### లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

సాధ్యమైనన్ని ప్రాంతీయ భాషలలో చట్టాలను తర్జుమా చేయాలని, అధికారభాషా కమిషన్‌కు తెలియ చేయబడిందని అస్సాం గుజరాతీ భాషలను తప్ప వివిధ ప్రాంతీయ భాషలలో చట్టాలను తయారుచేయటానికి ఆయా వ్యక్తులను నియమించడం జరిగిందని న్యాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ సి. ఆర్ పట్టాభిరామన్ నేడు లోక్‌సభలో తెలియచేశారు.

శ్రీ యం. యస్ ద్వివేది ప్రశ్నకు సమాధానం చెబుతూ, అయన, అస్సాం, గుజరాత్ భాషలలో చట్టాలను తయారుచేయటానికి వ్యక్తులను నియమించటానికి తగిన చర్యలు తీసుకోబడినాయని ఆయన అన్నారు. హిందీలో 10 చట్టాలను తర్జుమాచేయడం పూర్తిఅయిందనీ, ఇంకా 35 చట్టాలను తర్జుమా చేయవలసి వుందనీ, ఇంకా అవి పూర్తికాలేదనీ ఆయనఅన్నారు.

మీరట్ రాష్ట్రంలో ప్రైవేటు వ్యక్తులు యూనియన్లకు గల పాఠశాలల్లోని ఉపాధ్యాయుల జీతాలను, ప్రభుత్వ సాయాలలోని ఉపాధ్యాయుల జీతాలకు సమానంగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించుకున్నదని రాష్ట్ర విద్యా మంత్రి చెప్పారు.

## పోలీసు బృందంపై బందిపోట్ల దాడి

ఈటా, ఏప్రిల్ 26

ఉత్తరప్రదేశ్‌లోని ఈటా జిల్లా ఎదే గ్రామం పరిసరాల్లో పోలీసులు, బందిపోట్ల మధ్యన జరిగిన సంఘర్షణల్లో, బందిపోటు దొంగలలోని ఒకరు మరణించారని, మరి కొందరు గాయపడ్డారని తెలుస్తున్నది.

బందిపోటు దొంగల గాయపడిన పారిపోయారు. అయుధసామగ్రి కొంతవదిలేసి పారిపోయారు. అయుధసామగ్రి కొంతవదిలేసి పారిపోయారు.

## కీలక పరిశ్రమల్లో విదేశీ ప్రైవేటు పెట్టుబడులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

ఎరువుల పరిశ్రమేకాదుగా మన్నకీలక పరిశ్రమలలో విదేశీ ప్రైవేటు పెట్టుబడి దారులకు స్థానం కల్గించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ అంశంపై చర్చించటంలో పార్లమెంటు పక్షాలలో ధారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ వారాంతంలో బహుశా జరుపనున్నట్లు తెలుస్తున్నది.

## మాస్కోలో భారత రాయబారిగా శ్రీవి. కె. ఆర్. వి. రావు?

న్యూఢిల్లీ ఏప్రిల్ 26

ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ వి. కె. ఆర్. వి. రావు మాస్కోలో భారత రాయబారిగా నియమించబడ నున్నారని తెలుస్తున్నది. ప్రస్తుతం మాస్కోలో వున్న భారత రాయబారి శ్రీ టి. యన్. కౌల్‌ను విదేశాంగ శాఖలో కామన్వెల్తు వ్యవహారాల కార్యదర్శిగా నియమించాలని ప్రధానమంత్రి ఆలోచిస్తున్నారని గూడా తెలుస్తున్నది.

పారిస్‌లోని భారత రాయబారి శ్రీ దాతేశ్వర దయాళ్‌ను, భారత విదేశాంగశాఖ కార్యదర్శిగా నియమిస్తారనిగూడా తెలుస్తున్నది.

సర్వసైన్యాధ్యక్ష పదవినుండి పదవీ విరమణచేస్తున్న జనరల్ చౌధురి, వచ్చే సెప్టెంబరులో కెనడాలోని భారత హైకమిషనరుగా నియమింపబడవచ్చునని గూడా తెలుస్తున్నది.

## అలాంగ్ గొలుసు లేని దుస్థితం

### బొంబాయి ఎక్స్‌ప్రెస్ దుర్ఘటనపై లోక్‌సభలో పలువురి విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

బొంబాయి నుండి బెనారస్ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్‌లో నిన్న జరిగిన దుర్ఘటనపై మాట్లాడుతూ, ఆ రైలులో అలారం గొలుసు వున్నట్లయితే ఈ ప్రమాదం జరిగివుండేది కాదనీ, ఒకవేళ ప్రమాదం జరిగినా ఇంతగా ప్రాణనష్టం జరిగేది కాదనిపలువురు సభ్యులు నేడు లోక్‌సభలోఅన్నారు.

నిన్న బొంబాయినుండి బెనారస్ వెళ్తున్న రైలుపెట్టెలు నిప్పు అంటుకున్న కారణంగా సజీవ చనిపోవటం, 30 మందికి పైగా గాయపడటం పాఠకులకు విదితమే.

కొన్ని రైళ్ళలోనూ, కొన్నివిధాలలోనూ అలారం గొలుసులను లేకుండా చేయడాన్ని సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

దుర్వినియోగం చేయబడుతున్న కారణంగా తొలగించబడిన అన్ని సందర్భాలలోనూ, రైళ్ళు, ఇతర విధానాలలోనూ అలారం గొలుసులను తిరిగి ఏర్పాటు చేయటానికిప్రభుత్వంనిశ్చయించుకొన్నదనిరైల్వే శాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడులోక్‌సభలో ప్రకటించారు.

## రైలు ప్రేలుళ్ళకు తమకు సంబంధంలేదని నాగనాయకులు

కోహిమా, ఏప్రిల్ 26

శాంతిన్య నరిహద్దు రైల్వేలో ఇటీవల జరిగిన విధ్వంసక చర్యలను ఖండిస్తూ అజ్ఞాత నాగనాయకులు భారత ప్రభుత్వ నాయకులకు టెలిగ్రాములు పంపారు.

నాగభూమి ఫెడరల్ ప్రభుత్వం అని చెప్పబడుతున్న దానిలో హోంమంత్రి పేరున వలామణి అవుతున్న అజ్ఞాత నాగనాయకులు డి రెన్ రోడా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి, అస్సాం ముఖ్యమంత్రి శాంతి సంఘ

# ఆహార స్వయంసమృద్ధి సాధించలేక అమెరికాకు భారతప్రభుత్వ లొంగుబాటు

## చీమలవాగుపల్లి సభలో రాష్ట్రకమ్యూనిస్టు నాయకులు శ్రీ నల్లమల గిరిప్రసాదరావు ప్రసంగం

చీమలవాగుపల్లి, ఏప్రిల్ 25

పదెనిమిది సంవత్సరాల దీర్ఘకాలంలో ఆహార స్వయం సమృద్ధి సాధించలేక మన ప్రభుత్వం అమెరికా షరతులకు లొంగి పోయి మన స్వతంత్ర విధానాలకే ముప్పుతెస్తూందనీ, దీనికి వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనచేసి ఈ దివాళాకోరు విధానాలను మార్పించాలనీ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ నల్లమల గిరి ప్రసాదరావు ఇక్కడ జరిగిన బహిరంగసభలో అన్నారు.

అనంతపురంజిల్లా తాడిపత్రి తాలూకా చీమలవాగుపల్లెలో తాలూకా కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యంలో సమావేశం తాలూకా పార్టీ నాయకులు శ్రీ అశ్వత్థనారాయణరెడ్డి అధ్యక్షతన యీనెల 14 వ తేదీన జరిగింది.

సమావేశంలో రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ సభ్యులు, శ్రీ యస్. గిరిప్రసాదరావు జాతీయ అంతర్జాతీయ రాజకీయాల గురించి రిపోర్టు యిచ్చారు. కమ్యూనిస్టు కార్యక్రమం గురించి వివరించారు. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ముఖ్య నాయకులలో వచ్చిన రాజకీయ మార్పుల గురించి వివరించారు.

ముఖ్యంగా పాకిస్తాన్ చైనా, రష్యా, పట్ల వారి వైఖరులలో మార్పులు వచ్చినవని అన్నారు. అయితే ఈ రాజకీయ మార్పుల గురించి చాలా జాగ్రత్తగా ఆలోచన చేయాలనీ, వారు పూర్తిగా మారిపోయారనుకోవడం వాస్తవం కాదని అన్నారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి (యం. యల్.ఎ) మాట్లాడుతూ అనంతపురంలో మే 1 తేదీన జరుగనున్న రాయలసీమ క్షామనివారణ మహాసభ ప్రాముఖ్యత గురించి వివరించారు. దానికి ప్రజలను యితరపార్టీలను సమీకరించడానికి అనుసరించవలసిన పద్ధతులు గురించి వివరించారు.

రాత్రి యాదికలో కమ్యూనిస్టుపార్టీ బహిరంగసభ జరిగింది. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వెంగమనాయుడు అధ్యక్షత వహించారు, సభకు 800 మంది ప్రజలు హాజరైనారు.

చీమల వాగుపల్లె గ్రామ కమ్యూనిస్టుశాఖ వారు తిప్పారెడ్డిపల్లె, యాదికలో పూరిగింపు చేశారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి రాయలసీమలో యేదో ఒక ప్రాంతంలో కరువు వస్తూనే వుంటున్నదనీ, ఈ ప్రాంతానికి ప్రభుత్వం తగినంత డబ్బు కేటాయించి శాశ్వత కరువు నివారణకు తోడ్పడడంలేదనీ, అందుకుగాను ప్రజలు అన్ని పార్టీలు గూడా నిరసన తెలుపుతున్నాయనీ అన్నారు. వుదాహరణకు అనంతపురంజిల్లా పరిషత్ సమావేశంలో కాంగ్రెస్ కానక సభ్యులు చేసిన విమర్శ. అక్షరక్షరం తాము రాజీనామాలు పెట్టి శాశ్వత కరువు నివారణకు కృషి చేస్తామని హెచ్చరిక చేసినట్లు తెలిపారు.

వెనుకబడిన రాయలసీమకు ప్రభుత్వ బడ్జెట్‌లో కేటాయింపులు తక్కువగా వున్నవనీ, అదే సమయంలో అభివృద్ధి చెందిన కృష్ణా గోదావరి వగైరా జిల్లాలకు ఎక్కువ డబ్బు కేటాయించుతూందనీ ఏ పద్దులలో యెంత మొత్తాలు కేటాయించినది వివరంగా తెలియజేశారు. వెనుకబడిన ప్రాంతానికి ప్రాముఖ్యత యివ్వడం లేదనీ తాము అసెంబ్లీలో ఎంతచెప్పినా ప్రభుత్వం విన లేదనీ, కనుక ప్రజలు ప్రక్షాళనోద్యమాలు యిందుకు తగిన ఆందోళన చేయాలని విజ్ఞప్తి చేశారు.

తరువాత శ్రీ నల్లమలగిరి ప్రసాద్ ఇలా అన్నారు:

"దేశంలో యిప్పటికి మూడు పంచవర్ష ప్రణాళికలు ముగిసిపోయినాయి. కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయబడినాయి. ప్రణాళికలఖర్చుకనిపిస్తున్నదెంచారు. పనులు జేశారు. కాని దేశం అర్థికంగా ముందుకు పోలేదు, ప్రజల జీవనస్థాయి పడిపోయింది. వస్త్రులభారం మాత్రం పెరిగిపోయింది. చేసుకొన్న ప్రణాళికలు అనుకొన్న మేరకైనా సాధించలేదు. 18 సంవత్సరాలయినా, మనం ఆహార విషయంలో స్వయం సమృద్ధిని సాధించలేకపోయాం. ఫలితం అమెరికా నుండి ధాన్యం దిగుమతి చేసుకోవలసి రావడం, పి. యల్. 480 క్రింద వారుపెట్టిన షరతులకు లొంగిపోయి మనదేశ స్వతంత్ర విధానాల అస్తిత్వానికే ప్రమాదమేర్పడే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనచేసి ప్రభుత్వ దివాళాకోరు పద్ధతులను మార్పించుటకు తీవ్రమైన కృషి చెయ్యాలన్నారు.

ఇందుకు ప్రజలంతా బద్ధమై ఆందోళన గావించాలని చెప్పారు. తర్వాత వేరువేరు ప్రజలు రేషన్‌కోసం ఎలా పోరాడి విజయం సాధించుకున్నదీ, బెంగాల్, బీహారు, రాజస్థాన్‌లలో చేసిన బంద్ పుస్యాములు, వాటిని అణచడానికి ప్రభుత్వం అనుసరించిన దమనకాండనుగురించి వివరించారు. దేశరక్షణ పేరులో అరెస్టులు గావించడం, బ్లాక్ మార్కెట్ దారులను మాత్రం ముద్దుగా చూచడం ఇదేనా దేశరక్షణ అని ప్రశ్నించారు. డిటెన్షన్‌లో యింకా వేలాదిమంది రైతు, కార్మిక నాయకులను అట్టిపెట్టారనీ, వారు ఎవరి ఏజంట్లుకారని భారతదేశ పౌరులు మాత్రమేనని అన్నారు. వెంటనే విడుదల చెయ్యాలని కోరారు.

రాయలసీమ క్షామనివారణ మహాసభ జరిపినంతనే కరువు పరిష్కారం కాదనీ, యిది వొక మొదటి అడుగుగా భావించాలనీ, అందులో సమస్యలను చర్చించి కార్యక్రమం రూపొందించుకొని తర్వాత ప్రభుత్వం అమలుజరపడానికి పూనుకొనేంత వరకు ప్రజలు విశ్రమించకుండా ఐక్యతలో ఆందోళనచెయ్యాలని కోరారు.

ఏ సమస్యనుకూడా ఈ ప్రభుత్వం తనంతట తానుగా పరిష్కరించినది ఒక్కటీ లేదని వుదాహరణలతో చూపించారు. తర్వాత వందన సమర్పణతో సభ ముగిసింది.

## క్రికెట్ ఆటలో శిక్షణ

### విజయవాడలో కృషి

విజయవాడ, ఏప్రిల్ 24

విజయవాడలో యువకులకు క్రికెట్ ఆటలో శిక్షణ యిచ్చేందుకు ఒక కోచింగ్ కాంపును యేర్పాటుచేసే విషయంలో తాను శక్తివంచనలేకుండా కృషినియగలనని రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ ఎం.ఆర్. అప్పారావు నేటి సాయంత్రం గాంధీనగర్ క్రికెట్ క్లబ్ వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ ప్రకటించారు.

క్రికెట్ క్లబ్ ఉపాధ్యక్షులు డాక్టరు డి. మోహన్‌దాసు మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు.

శ్రీ అప్పారావు తమ ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన క్రీడాకారులను పిలిపించి వివిధ ఆటలలో కాలేజీ స్థాయిలోను హైస్కూలు స్థాయిలోనూ శిక్షణ యిప్పించడానికి కృషి జరుగుతున్నదన్నారు.

హైదరాబాదులో 40 లక్షల ఖర్చుతో నిర్మించిన ఫతేమైదాన్‌మాదిరిగానే ఇండోర్ గేమ్సు నిమిత్తం 12 లక్షల రూపాయల వ్యయంతో మరొక స్టేడియమును నిర్మించదలచినట్లుగా ఆయన ప్రకటించారు.

ప్రతి జిల్లాలోనూ స్టేడియములు నిర్మించదలచినట్లుగా ఆయన చెప్పారు. విజయవాడలోని స్టేడియమును స్థానిక క్రీడాకారులు క్రీడలయందు అభిమానము కలవారు సద్వినియోగము చేసుకోవాలని ఆయన కోరారు.

కార్యదర్శి డాక్టరు అవనిగడ్డ గోవిందరాజులు మాట్లాడుతూ తమ క్లబ్ తరపున క్రికెట్ కోచింగు క్యాంపు నిర్వహించనున్నామని ప్రభుత్వం తగిన సహాయం చేయాలని కోరారు. క్రికెట్ అసోసియేషన్ అఫిలియేషన్ కోసం ప్రయత్నిస్తున్నామని, క్లబ్‌ను రిజిష్టరు చేయించామనిన్నీ ఆయన పేర్కొన్నారు. ఉదారమైన క్రీడాభిమానులు తమకు ప్రోత్సాహము కలుగజేయవలెనని విజ్ఞప్తి చేశారు. మంత్రిగారు తమ క్లబ్‌పట్ల ఆదరణతో వార్షికోత్సవమునకు విచ్చేసినందులకు కృతజ్ఞత తెలిపారు.

శ్రీ పి. హనుమంతరావు ప్రముఖులపద్దనుండి వచ్చిన సందేశాలను చదివారు.

## భీమవరంలో కొక్కో ఛాంపియన్‌షిప్ పోటీలు

భీమవరం, ఏప్రిల్ 25

పశ్చిమ గోదావరిజిల్లా భీమవరంలో 1966 మేనెల 6 నుండి 8 వరకు కొక్కో ఛాంపియన్‌షిప్ పోటీలు జరుపబడతాయి.

మహారాష్ట్రలోని కరాడ్‌లో మే 19 నుండి 22 వరకు జరిగే జాతీయ కొక్కో ఛాంపియన్‌షిప్పు పోటీలో ఆంధ్రప్రదేశ్ నుండి పాల్గొనేటట్లు, పురుషుల టీమును ఆడగానున్నను ఇక్కడే ఎన్నుకోడం జరుగుతుంది. పోటీలో పాల్గొనేవారు ఏప్రిల్ 30 లోగా కె. రామరాజు' ఫిజికల్ డైరెక్టరు, డబ్ల్యు. జి. బి. కళాశాల, భీమవరం, పశ్చిమ గోదావరిజిల్లా నిమనాపూర తమ ఎంట్రీలను పంపాలి.

1966 మే 6 న ఉదయం గం. 9.00 నుండి గం. 12.00 వరకు భీమవరంలో ఆంధ్రప్రదేశ్ కొక్కోసంఘం రిఫరీ పరీక్షలు జరుపుతుంది. రిఫరీ పరీక్షలో పాల్గొనేవారు ముందుగా ఆంధ్రప్రదేశ్ కొక్కోసంఘ కార్యదర్శి శ్రీ వి. సీతారామస్వామి 3-5-1137/1 రాంకోటి, హైద్రాబాద్‌కు తెలియపరచి, పరీక్ష కేంద్రంవద్దకు సరాలంలో హాజరవాలి.

## విజయవాడ 25 వ వార్డుకు మంచినీటి సౌకర్యం

### కల్పించాలని శ్రీ కె. యల్ రావుకు మెమొరాండం

విజయవాడ, ఏప్రిల్ 24

విజయవాడ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ యస్. అప్పారావు కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ కె. యల్. రావుకు నేడు ఒక మెమొరాండం సమర్పించారు. అందులో యిలా వుంది:

విజయవాడ పశ్చిమవైపు చివర 25 వ వార్డులోని దుర్గాఅగ్రహారం, శీతారాంపురం సూర్యారావు పేటలలో పన్నెండు వేల మంది జనాభా నివసిస్తూ వున్నారు. వీరికి చాలా కాలంనుండి మంచినీటి సప్లయి లేదు. 1964 ఆగస్టులో 12 అంగుళాల మెయిను వేసి మూడవరం వరకూతీసుకువెళ్ళిన తర్వాత నీటికొరత కొంత తగ్గినది. కాని దిగువ వీధులలో సబ్ మెయినులు లేనందున నీరు వున్న నీటి కొరత అలానే వున్నది. 1963 లో కొన్ని వీధులకు, 1964-65 లో కొన్ని వీధులకు సబ్‌మెయిన్ వేయవలసినదిగా తీర్మానాలుచేసి సూపరింటెండింగు, యింజనీరు, పబ్లిక్‌వర్క్సు శాఖ ఉద్యోగులందరు స్వంతంగా ఆలోచించాలనీ భవనానికి శంకుస్థాపనచేస్తూ శ్రీ కె. యల్. రావు సలహా యిచ్చారు.

1. మల్లెల శ్రీరామమూర్తి వీధి, 2. వీరమాచనేని రంగారావు వీధి, 3. వారణాసివారి వీధి, 4. అయినవోలువారి వీధి, 5. దాసరాంవారి వీధి, 6. దాసరాలవారి వీధికి తూర్పువైపు వీధి (జవహర్‌లాల్‌నెహ్రూ వీధి)లలో సబ్ మెయిన్ లు వేయించాలి. 3-12-63 న నెం. 1579 తీర్మానంలో దుర్గయ్య వీధి, డాక్టరు అప్పమాంబవీధి, వాడేవల్లివారి వీధి, గోవిందరాజులునాయుడు వీధి చివరి భాగాన శీతారాంపురంవీధిలో నివసించే ప్రజలు పైపునైనుకు అయ్యే ఖర్చులో సగం రు6,750 లు మున్సిపాలిటీకి చెల్లిస్తామనివ్రాసి యిచ్చినారు. అందుచేత పై ప్రదేశాలలో సబ్ మెయినులను వేయించి ప్రజలకు నీళ్ళ యిబ్బందులను తొలగించవలసిందిగా కోరుతున్నాను.

1964 వ సంవత్సరంలోచేసిన 12 అంగుళాల మెయినునుండి దోయపాటివారి మెయినుకు' ఇంగ్లీషు అక్షరం టి అకారంలో వుండే పైపులు కలపాలి ఏలూరురోడ్డులో రెండు టీ పైపులు కలుపుటవల్ల నీటిసప్లయి బాగా యున్నది.

సబ్ మెయిన్స్ వేయుటకు జి. ఐ. పైపుల సప్లయిలేదని చెప్పెనందువలన అర్. సి. పైప్సు వేయుటకు పర్మిషన్ యిస్తిరి వలసినదిగా సూపరింటెండెంటు యింజనీరు, పబ్లిక్ హెల్తు యిన్సు సర్కిలు, గుంటూరు వారికి 22-1-66 వ తేదీన విజయవాడ మునిసిపల్ చైర్మనుగారిద్వారా రెండుత్రాయుట జరిగినది. రెండింటికి సమాధానము రాలేదు. తక్కువ ఖర్చుతో అర్. సి. పైపులు వేయుటకు అనుమతించాలి.

తెనాలి సైనిక అల్ బిర్రాన్ పర్వతకొనను గ్రుద్దుకొనిన పరితంగా 5 గురు మృతి చెందారు.

## ఒప్పందానికి విరుద్ధంగా సర్వారాయ జౌళిమిల్లు యజమానుల చర్యలు

### పనినుండి 58 మంది కార్మికుల నిలుపుదల

కాకినాడ, ఏప్రిల్ 25

కాకినాడలోని సర్వారాయ జౌళిమిల్లు కార్మిక సంఘాధ్యక్షులు, శ్రీ సి. వి. కె. రావు ప్రధాన కార్యదర్శి శ్రీ పెట్టా సుబ్బారావు యిచ్చింది ప్రకటన చేస్తున్నారు:

"మిల్లులో 19 రోజులుగా జరిగిన కార్మికుల సమ్మె పరిష్కారానికి కార్మికమంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి కలగచేసుకొని తగు కృషిచేశారు. కార్మికుల కోర్కెలు పారిశ్రామిక కోర్టుకు పంపబడాయని లొంగింపుకుదరనని చెప్పారు.

కార్మికమంత్రి చేసిన విజ్ఞప్తిని లక్షగుణంగా కార్మికులు తమ సమ్మె విరమించుకొని, పనులలోకి వెళ్ళారు.

ఒప్పందం జరిగిన రెండు రోజులుతర్వాత నుంచే మేనేజిమెంటు కార్మికులపట్ల కక్ష సాధించే విధానాన్ని తృణీకార రోరజిని చేబట్టి. రెండు బాయిలరులో 20 మంది కార్మికులను ఒకసారి, 22 కార్మికులను మరొకసారి పనులనుండి తీసివేశారు. మిల్లు మేనేజిమెంటు జడ్జి. ప్రాసిక్యూటరు పాత్రలను తానే నిర్వహిస్తోంది. గత సంవత్సరకాలంలోను యింతవరకు మొత్తం 58 మంది కార్మికులను పనులనుండి తొలగించి, పారిశ్రామిక తగాదాను లేవిగి రెచ్చగొడుతోంది. ప్రభుత్వ కృషిని విఫలం చేయడమే కాకుండా, కార్మికుల జీవనాధారం పోగొట్టడానికికూడా పూనుకుంది.

సస్పెండు చేయబడిన, తొలగింపబడిన వారిలో కార్మిక సంఘ, ఉద్యోగుల, సంఘ కార్యవర్గులు యిద్దరూ రెండు సంఘాలలోని ముఖ్య నాయకులు ఇటీవల, జరిగిన సమ్మెకు నాయకత్వం వహించినవారు అందరూ వున్నారు. వారందరూ ఎంతోకాలం నుండి సర్వీసులో ఉన్నవారే.

గత సంవత్సర కాలంనుండే సర్వారాయ జౌళిమిల్లు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అనేకసార్లు ప్రభుత్వ దృష్టికితీసుకు వెళ్ళడం జరిగింది. కాని ప్రభుత్వం ఎట్టివర్యతీసుకోలేదు. పర్యవసానంగా పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం కార్మికులు సమ్మెకు పూనుకోవలసివచ్చింది.

చివరికి ప్రభుత్వం కలగజేసుకుని వివాదాన్ని పరిష్కారం చేసినా, కార్మికులపట్ల మిల్లు యజమానులు అవలంబించే కక్ష సాధింపు పద్ధతివల్ల తృణీకార విధానంవల్ల తిరిగి సంక్షోభం ప్రారంభమైంది.

వెంటనే కార్మిక మంత్రి పరిస్థితుల తీవ్రత గుర్తించి కలగచేసుకుని వివాదాన్ని పరిష్కరిస్తారని ఆశిస్తున్నాం. సర్వారాయ జౌళిమిల్లు కార్మికుల పోరాటానికి అన్ని సోదర ట్రేడ్ యూనియన్లు సహకారం అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

## రాజులపాలెం యువజన పరోపకార సంఘ వార్షికోత్సవం

కొత్తపేట, ఏప్రిల్ 25

తూర్పుగోదావరిజిల్లా కొత్తపేటతాలూకా రాజులపాలెం యువజన పరోపకారసంఘం తన తృతీయ వార్షికోత్సవాన్ని యీ నెల 20 న ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకొన్నది. కార్యదర్శి నివేదిక చర్చల అనంతరం సూతన కార్యవర్గమునకు శ్రీయుతులు పుయ్యూరి వెంకట్రాజు (అధ్యక్షులు), పేరిపల్ల చినసత్యనారాయణరాజు (ఉపాధ్యక్షులు) పుయ్యూరి లక్ష్మీపతిరాజు (కార్యదర్శి), పరిపెల్ల సత్యనారాయణరాజు, పుయ్యూరి గంగరాజు, పేరిపల్ల సత్యనారాయణరాజు సభ్యులు)గార్లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

అనంతరం బహిరంగసభ జరిగింది. స్థానిక సర్పంచ్ శ్రీ పుయ్యూరి సూర్యనారాయణరాజు సభకు అధ్యక్షత వహించారు. ప్రారంభంలో శ్రీ లక్ష్మీపతిరాజు సభికులపజ్ఞన అధ్యక్షుని, (జిల్లా కమ్యూనిస్టు నాయకుడు) శ్రీ ముక్కపాటి సూర్యనారాయణ, యువజనసంఘ కార్యకర్త డి. హెచ్. వి. కృష్ణయ్యగార్లను వేదికపైకి ఆహ్వానించారు.

మొదట శ్రీ కృష్ణయ్య ప్రసంగిస్తూ యువజనోద్యమాన్ని క్లుప్తంగా వివరించారు. ప్రభుత్వ ప్రణాళికలు యువజనులను ప్రోత్సాహ పరిచేవిగా లేవన్నారు. గత దీపావళిలో పుదుచ్చేరిలో జరిగిన అఖిల భారత యువజనసమాఖ్యచేసిన నిర్ణయాలను వివరించారు. దవళేశ్వరంవద్ద బ్యారేజిని నిర్మించాలని యువజనసంఘంచేసిన ఆందోళనలో భాగంగా జిల్లాలో మొట్టమొదటి అ సమస్యపై అఖిలపక్ష సభను ఏర్పాటు చేసిన యువజన పరోపకారసంఘ కృషిని గుర్తుచేశారు.

శ్రీ పుయ్యూడి ప్రసంగిస్తూ యువజనులలో అవిద్య నిర్మూలించాలన్నారు. అన్నిటిలోను అదర్శవంతంగావుంటూ యువజనులు పురోగమించాలని ఉద్బోధించారు. తృతీయ వార్షికోత్సవాన్ని జరుపుకొంటున్న యువజన పరోపకార సంఘానికి తమ శుభాకాంక్షలు తెలిపారు. అనంతర శ్రీ నంబూరి వెంకటసుబ్బారావుగారు (బి. యస్సీ. విద్యార్థి) స్థానిక సంఘంలోని కొట్టిపాటి బలహీనతను సవరించుకోవాలని చైతన్యవంతంగా వుండాలని కోరారు.

ధవళేశ్వరంవద్ద బ్యారేజి నిర్మించుటలో జాగుచేయరాదని, బ్యారేజి నిర్మాణం పూర్తయే వర్యంతం 'నీటివిడుదే' లేకుండా ప్రస్తుతమున్న ఆసక్తిని వెంటనే పురమాయించుకొని, విశాఖపట్టణంలో ఉక్కుకర్మాగారాన్ని నెలకొల్పాలని, పారిశ్రామికంగా వెనుకబడివున్న ఆంధ్రదేశంలో తగు పరిశ్రమలు నెలకొల్పడానికి కేంద్రం పూనుకోవాలని, యిచ్చాపురం నుండి వెంటనే యుద్ధ విరమణ జరగాలని జెనీవా ఒప్పందం అమలు జరగాలని మన్నుగు తీర్మానాలు శ్రీ లక్ష్మీపతిరాజు ప్రవేశపెట్టారు. సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

అధ్యక్షుని వందన సమర్పణ అనంతరం అల్పాహార విందు జరిగింది. అనంతరం రానేంకర నిర్జల నిస్సర్స్ దళం వారి చే 'హల్లాటియుద్దం' బుర్ర కథ చెప్పబడింది.

సౌత్‌నాగ్ మెమొరియల్ ఫుట్‌బాల్ పోటీలలో పంజాబ్ పోలీసు క్లబ్ విజయం పొందింది.

## విజయవాడ

### ఇరిగేషన్ కన్‌సర్వెన్సీ సబార్డినేట్ల సంఘ 15 వ వార్షికోత్సవం

విజయవాడ, ఏప్రిల్ 25

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సు శాఖ ఇరిగేషన్ కన్‌సర్వెన్సీ సబార్డినేట్ల సంఘ 15 వ వార్షికోత్సవం నిన్న యిక్కడ జరిగింది.

కృష్ణా స్పెషల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎస్. రామచంద్రరావు సభకు అధ్యక్షత వహించారు.

కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ కె. ఎల్. రావు సంఘభవనానికి శంకుస్థాపన చేశారు.

కృష్ణా తూర్పుడివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ వి. వెంకన్న జండా ఎగురవేశారు.

ప్రస్తుతం అవ్యవహారిస్తున్న నీటిని చాలా జాగ్రత్తగాను, పొదుపుగాను వాడుకోవాలనీ, పబ్లిక్‌వర్క్సు శాఖ ఉద్యోగులందరు స్వంతంగా ఆలోచించాలనీ భవనానికి శంకుస్థాపనచేస్తూ శ్రీ కె. యల్. రావు సలహా యిచ్చారు.

ఇఱ్ఱాయిల్‌లో భూములకు నీటిని చాలా పొదుపుగా వాడుతారనీ, అందుచేత మనం ఇఱ్ఱాయిల్‌ను అదర్శంగా తీసుకోవాలనీ చెప్పారు. సోవియట్సు నమూనా విధానానికి అనుగుణంగా సంఘంపేరును ఇరిగేషన్ కన్‌సర్వెన్సీ అసిస్టెంట్సు అసోసియేషన్ అని మార్చాలని రావు సూచించారు. సంఘ భవన నిర్మాణానికి కొంత నిధి యిస్తామనికి సహాయ పడతానని చెప్పారు.

ఒకవైపున మనదేశాన్ని శత్రువులు దెబ్బతీస్తున్నారనీ, రెండవవైపున ఆహార సమస్య ఎదురైందనీ, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ పై సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలనీ ప్రారంభోపన్యాసంలో ఎగ్జిక్యూటివు ఇంజనీరు శ్రీ ఎ. రామచంద్రరావు చెప్పారు. పబ్లిక్‌వర్క్సు శాఖలోని ప్రతి ఉద్యోగి పంటపొలాలకు సకాలంలో నీరు విడివిట్టి, మంచి పంటలు పండడానికి తోడ్పడాలనీ, అదే సమయంలో నీటిని ఏమాత్రం వృధా చెయ్యరాదనీ చెప్పారు.

తర్వాత అహ్వానసంఘ కార్యదర్శి శ్రీ వై. వి.నారాయణ సంఘం ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసి, కార్యదర్శి నివేదిక సమర్పించారు.

సభాప్రారంభంలో ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ ఎ. శివానందశర్మ అతిథులకు స్వాగతం చెప్పారు.

## విజయవాడలో బీదలకు అన్నదానం

విజయవాడ, ఏప్రిల్ 25

ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీవారు నిన్న సుమారు వెయ్యి మందిబీదవారికి, పిల్లలకు అన్నదానంచేశారు.

# ఆదిలాబాద్ జిల్లాలో గోండురైతులపై ఫారెస్టుశాఖ కేసులు

## తరతరాలుగా కష్టించి సాగుచేసిన భూములనుండి రైతులను వెళ్లగొట్టడానికి నిర్బంధకాండ

(విశాలాంధ్ర విలేకరి)

కాగజ్‌నగర్ ఏప్రిల్ 23

అసిఫాబాదుతాలూకాలో గోండురైతులపై ఫారెస్టు భూమి ఆక్రమించుకో అడవిని కొట్టుచున్నారని జంగ్లాత్ అమీన్ శ్రీజితేంద్ర, న్యాయశాఖ అమీన్, ఇద్దరు చౌకీదార్లు నాయకత్వాన 24 టి. హెచ్. 'నెమిస్ల క్రింద పంపుపల్లి గోయిగాం ఒక గ్రామం గోండు రైతులపై కేసు బనాయించి కోర్టులో కేసు పెట్టారు. ఆ కేసు ఏప్రిల్ 21 తారీఖున అసిసాదాబ్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారించి చించుపల్లి గ్రామ నివాసి పదహృదయరావైన శ్రీపతి గోదుదాయికి రు. 300/- జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో 6 వారాల జైలు శిక్ష విధించారు.

మరో ఇద్దరి రైతులకు రెండు మాసముల పాటు జైలు శిక్షలు విధించుతూ తీర్పు నిచ్చారు.

ఇంతపూర్వం "వాంకిడి" బ్లాకులోని గ్రామాల రైతులపై ఇదేవిధంగా జంగ్లాత్ దాంష్లు కోర్టులో కేసులు పెట్టారు. అప్పుడు కూడా 20 మంది రైతులకు బక్కొక్కరికి రెండు మాసముల పాటున శిక్షలువిధించారు.

ఫారెస్టు వారు అడవుల నరుగుతున్న రైతులపై జరిపే తీవ్రమైన నిర్బంధత్వ దాడిని ఖండిస్తూ ఆదిలాబాదుజిల్లా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శులు శ్రీ వి.సత్యయ్య, శ్రీ యం. తిరుపతిరావునారలు తీవ్రంగా ప్రకటిస్తున్నారు:

"ఆదిలాబాదు జిల్లాలో 100 కి 35 వంతులు గోండు ప్రజలు ఉంటారు. ఆ గోండు ప్రజలు అడవి వాసుల కాలంనుండి బాహ్య నిర్వాసిత ప్రాంతాలైన అరణ్యాలలో, కొండలలో ఘోరిగుడిసెలలో ఉంటూ జీవద్భావ నివారణకై కంపమూలాలు బతికుతూ పూరిగుడిసెలలో జీవించే నిరుపేదప్రజలు 1946 - 48 సం॥ మధ్యగోండులను మట్టుపట్టాలన్న నైజాం నవాబు మైళాలికశృంఖలం తెంపుకొన్నారు, గోండు ప్రజల హక్కుల సంరక్షణకు త్యాగాలుచేసి వీరమరణాలు పొందిన 300 మంది వీరులను, వారి నాయకులైన కుమురం భీముని, అ వీరుల అశయాలను ఇప్పుడిప్పుడే గోండు ప్రజలు మరువలేదు.

ఆ అమరవీరుల గ్రామాల పరిసర ప్రాంతాల్లోనే జంగ్లాత్‌వారలు జరిపే దౌర్జన్యాలు గత 8, 9 మాసాలనుండి విపరీతమయ్యాయి.

నిస్సారమైన భూములను దీర్ఘకాలం నుండి కష్టపడి సాగుచేస్తూ సారవంతమైన స్థితికి తెచ్చిన గోండురైతుల భూములలో వారి పట్టాభూములలో నైతం "బాంబరీ టైగర్లు" వేసి "అక్షరమొక్కటి ఫారెస్టును అక్రమించారా"న్న నేరాలు ఆరోపించుతున్నారు. తిండిపు, గుడ్డబలేనివేదగోండుప్రజలను ఈ జంగ్లాత్‌వారు అంచాలు అడిగి ఇచ్చినవారలను మన్నించుకూ లేనివారు దండించుతున్నారు. రెండురోజులకు ఒకపూట తిండి దొరుకులేనే పండుగ మాదిరిగ భావించే అ నిరుపేదలను ఈ ఫారెస్టువారులు వందలాని రూపాయల లంచాలు డిమాండ్ చేస్తే, తనిరుపేదలు ఇవ్వలేనిస్థితిలో ఉండడం అందుచే వారిని కోర్టుల కెక్కించి జరిమానాలు వేయించి వారి ద్వారా శిక్షలు ఇప్పించడం జరగుతున్నది.

అధికారోత్పత్తికై సాగుకు లాయకైన ప్రతి అంగుళం భూమినిపూడా విడువకుండా సాగుచేయాలని "జై కిసాన్" అంటూ రైతును ప్రోత్సహించవలసిన ఒకవైపు ప్రభుత్వం చెబుతున్నది, కాని మరొకవైపు కొన్నికరాలు కష్టపడి సాగులోకి తెచ్చిన భూములలో సాగుచేసుకోనీయకుండా వెళ్ళగొడుతున్నారు. తన రక్తాన్ని చెమటగామార్చి రక్షించేవారిని పీడించుకొని తింటున్నారు. కావున ప్రభుత్వంవారు గోండు ప్రజలకు జరిగే ఈ అన్యాయాన్ని అరికట్టి. అధికారోత్పత్తికి అవరోధం కల్పించి ఏజెన్సీ ప్రాంతపు పారెస్టువారిపై ముఖ్యంగా అదిలాబాదుజిల్లా పారెస్టువారిపై తగువర్య తీసుకోవాలని కోరుతున్నాము.

## మేడే రోజున ఆకలియాత్ర సన్నాహాలు

### ఆదోనిలో

ఆదోని, ఏప్రిల్ 22

మే దినోత్సవాన్ని ఆకలి యాత్రగా జరపడానికి ఆదోని పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యక్రమం తీసుకుంది. టౌను కమిటి సభ్యులు అహా పేటలకు బాధ్యులుగా నిర్ణయించబడి సన్నాహాలు ప్రారంభించారు. ఆ ప్రకారంగా తమాషా 'చే' డేను కరువు నివారణ దినంగా జరపాలని, పెద్ద ఎత్తున రైతులు, కూలీలతో సంయుక్తంగా కార్మికులు ఆకలియాత్ర జరపాలని నిర్ణయం తీసుకొని వివిధ పేటల్లో కృషి చేస్తున్నారు.

జిల్లా రైతుసంఘాధ్యక్షులు వై. స్వామిరెడ్డి ప్రత్యేకంగా యిచ్చిపంపిన కృషి చేస్తున్నారు. రైతుపేటలైన లంగరు భావిపేట, కార్‌వాన్‌పేట, కౌదాలుపేట, బోయగేరి, శుక్రవారపుపేటల్లో సభలుపెట్టి పట్టణ సమస్యలైన శ్రీ కె, అంజనేయులు; నేటి ప్రధాన సమస్యలమీద శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి రాయలసీమశాశ్వతక్షామనివారణమహాసభ ప్రాముఖ్యత గురించి కర్నూలు జిల్లాలో ఏయే చోట్ల ఎలాంటి పరిస్థితులు వున్నదీ, ఆదోని ఫిర్కా గ్రామాల రైతుల తక్షణ సమస్యలు ఏమిటి? మున్నగువాటి గురించి శ్రీ స్వామి రెడ్డి వివరిస్తున్నారు.

మిగతా పేటలలో అనగా గొళిపేట, సదాశివపేట, మున్సిపల్ వర్కర్సుకాలనీ లేబరుకాలనీ, నల్లగేటు, పెదమదిగగేరి, హాలగేరి, కట్టుభావి, పర్వతాపురంచోట్ల వీధి మీటింగులుపెట్టి ప్రజలకు సమస్యలను వివరించారు. యీ మీటింగులలో శ్రీ స్వామి రెడ్డి, శ్రీ అంజనేయులు, ఎన్. రామచంద్రారెడ్డిగార్లు ఉపన్యసించారు.

ప్రధానమైన 5 కోర్కెలు. (1) లక్ష జనాభాకు మించినా చట్టబద్ధ రేషనింగు పెట్టలేదు. తాత్కాలికంగానైనా ఇన్‌ఫార్మల్ రేషనింగ్ ప్రవేశపెట్టి ప్రత

# రేడియో

## గురువారం ఏప్రిల్ 28

శక 1888 ★ వైశాఖ 8

### విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-30 వందేమాతరం, సుప్రభాతం, ప్రసార విశేషాలు: 6-40 అం. వా: 6-45 భక్తిరంజని: 6-55 సూక్తి ముక్తావళి: 7-00 తె. వా: 7-15 ప్రాంజలి: 7-30 సంగీత కిటకిట: 7-45 పల్లవిపల్లవి తాదేవి: 8-00 అం. వా: 8-15 హిం. వా: 8-30 వేణువు: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నము: 12-30 కార్మికులకు - హైదరాబాద్: 1-00 పల్లవిపల్లవి సీతాదేవి: 1-30 అం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు: 5-35 హైదరాబాద్: 6-00 అం. వా: 6-05 వార్తాస్రవంతి: 6-15 ప్రాం. వా: 6-25 ప్రస్తుతాంశం: 6-30 హైదరాబాద్: 7-00 తె. వా: 7-15 దీక్ష: 7-25 ముఖ్య ప్రకటనలు: 7-30 పి. రిలే: 7-45 యువతరంగం-రూపకం: 7-45 హైదరాబాద్: 8-00 రేడియో న్యూస్ రీల్: 8-40 చిత్రతరంగిణి: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం: 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

### హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-30 వందేమాతరం, కార్యక్రమ వివరణ: 6-40 అం. వా: 6-45 భక్తి రంజని: 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా: 7-15 వి. రిలే: 7-30 శారదా రామనాథన్: 7-45 సంగీత కిటకిట: 8-00 అం. వా: 8-15 సంకీర్తనం: 8-30 వి. వలె: 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు - హైకో-ఆపరేటివ్ స్టోర్సు చూపాలా- రూపకం: 1-00 శ్రీనివాస్ ఉరూ: 1-30 అం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన: 2-01 సంగీతసంగీత: 2-10 ఉ. వా: 2-20 అంజనీదేవి లోలేకర్: 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు: 5-35 గ్రామలక్ష్మి: 5-50 బాలవిహార్: 6-00 అం. వా: 6-05 ప్రాం. వా. ఉర్దూ (హైదరాబాద్, కథనాలు మాత్రమే) 6-15 ప్రాం. వా: 6-25 ప్రస్తుతాంశం: 6-30 వ్యావసాయిక విషయాలు: 7-00 తె. వా: 7-15 దీక్ష: 7-25 ముఖ్య ప్రకటనలు: 7-30 వి. రిలే: 7-45 రాగం, తానం, పల్లవి: 8-30 రేడియోన్యూస్ రీల్: 8-40 మనోలిన్: 9-50 ఈరోజు వార్తమెంటులో: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం: 10-30 అం. వా: 10-35 నేటిభావన - జన గణ మన. సమాప్తి.

### హైదరాబాద్ - (బి)

### కడప

333.3 మీ. (900 కిలో సై.)

### విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)
[హైదరాబాద్ మాత్రమే]

ఉదయం: 6-30 హైద.ఎ.వలె: 7-45 సమాప్తి.

47.02 మీ (6120 కిలోసై)

8-0 హైద. ఎ. వలె: 9-00 సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.)
[హైదరాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 12-30 హైద. ఎ. వలె: 1-00 శారదా రామనాథన్: 1-30 హైద. ఎ. వలె: 2-10 శారదా రామనాథన్: 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5-30 హైద. ఎ. వలె: 7-00 తె. వా: 7-15 హైద. ఎ. వలె: 8-30 వాద్య గోష్ఠి: 8-50 హైద. ఎ. వలె: 9-15 అంగళం: 9-30 హైద. ఎ. వలె: 10-35 వాతావరణ సూచన - నేటి భావన - జన గణ మన - ప్రసార సమాప్తి.

### మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళ గానం: 7-0 తె.వా: (193.5 మీటర్లపై గూడా) 7-15 సంగీత మంజరి: 7-30 తియముత్తై పాడల్‌గళ్: 8-00 అం. వా: 8-15 ప్రసార సమాప్తి:

211.3 మీ. (1420 కిలోసై)

మధ్యాహ్నం: 12-00 కార్మికుల కార్యక్రమం: 1-00 పాశ్చాత్య సంగీతం: 1-30 అం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 మహిళా మండలి- చీకటిదారి సీరియల్ నవల - 2 వ భాగం: 2-30 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

[5-30 నుండి 6-30 వరకు 60.98 మీ.గూడా]

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం: 6-00 అం. వా: 6-05 ప్రాంతీయవెయిటింగ్: (193.5 మీటర్లపై గూడా) 6-20 వాతావరణ సూచన - స్థానిక ప్రకటనలు: 6-40 నుంచర పల్లి శ్రీనివాసన్: 7-00 తె వా: 7-15 వాద్య సంగీతం: 7-30 గీతమాలిక: 8-00 అంగళం: 8-10 విరామసంగీతం: 8-15 అంజలి: 8-30 రేడియో న్యూస్ రీల్: 8-45 విరామసంగీతం: 8-50 ఈరోజు పార్లమెంటులో: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం- తెలుగు: 10-10 వాద్య సంగీతం: 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన - జన గణ మన - సమాప్తి.

మే 9 న జరుపబడే ప్రపంచ కొటేనిస్ టైలో పాల్గొంటున్నారని తెలియపరిచింది.

# చేనేతపరిశ్రమ ప్రస్తుత పరిస్థితి : ఎదుర్కొంటున్న చిక్కులు

భారతదేశ ప్రసిద్ధ పరిశ్రమలలో చేనేత పరిశ్రమ ఒకటి ఇది చాలా పురాతనమైన పరిశ్రమ చరిత్రాత్మకమైనది. ఇది ఒకానొకప్పుడు దేశ సంస్కృతిని, నాగరికతనూ దేశ దేశాలకు చాటింది. ఇది దేశ ప్రజల కనీసావసరమైన వస్త్రాలను పూర్తిగా ఉత్పత్తి చేయడమేగాక పెద్ద పెద్ద మొత్తాల్లో విదేశాలకు ఎగుమతిని చేసి, దేశానికి సంపదతో పాటు కీర్తి ప్రతిష్ఠలను కూడా సంపాదించిపెట్టింది. ఈ వస్త్రాలలో అందం దండాలకు మనోజ్ఞమైన రంగులను, కళాత్మకమైన డిజైన్లను విదేశీయులు అచ్చెరువొందేవారు భారతదేశ వస్త్రాలంటే మంచి మోజులో కొనేవారు. ఇటువంటి కళాత్మకము. అందందాలతో కూడిన వస్త్రాలతో రాజసవలు, రాజ మందిరాలు అలంకరింపబడేవి.

యంత్ర పరిశ్రమద్వారా వస్త్రోత్పత్తి ప్రారంభమైననాటినుండి మిల్లుదుస్త్రాలపోటీని ఈ చేనేత పరిశ్రమ ఎదుర్కోవలసి వచ్చింది. అంతే గాక యంత్ర పరిశ్రమను కాపాడేందుకుగాను చేనేత పరిశ్రమను వాడే దిగుమతి సూలుపై పరాలు ప్రభుత్వం దిగుమతి సుంకం వంటి వాటిని విధించడం ప్రారంభించింది.

ఇటువంటి ఇబ్బందులను, ఒడుదుడుకులను ఎదుర్కొన్నప్పటికి చేనేత పరిశ్రమ నాశనం కాకుండా తనను తాను రక్షించుకొని నేటికీ నిలబడ గలిగింది. నేటికీకూడా ఇది జాతీయ పరిశ్రమలలో ఒక ప్రధాన పరిశ్రమగానే పరిగణింపబడుతుంది.

నేడు చేనేత పరిశ్రమ 30 లక్షలమైగా మగ్గాలపై 75 లక్షల మంది చేనేత కార్మికులకు పని చూపిస్తూవుంది. దీనిపై 2 కోట్ల మందికిపైగా ఆధారపడి జీవిస్తున్నారు. దేశావసరాలకు సరిపడే వస్త్రాలలో మూడవ వంతును ఇవ్వగలిగి ఉత్పత్తిచేస్తూ వుంటుంది. ఇటీవలగా ఏటా 15 కోట్ల గజాల అర్థరహిత రకపు వస్త్రాలను విదేశాలకు ఎగుమతి చేస్తూవుంది.

దేశ ఆర్థిక వ్యవస్థలో చేనేత పరిశ్రమకు గల స్థానాన్ని, ప్రాముఖ్యతను కేంద్ర ప్రభుత్వం గుర్తించి, వ్యవసాయం తరువాత ఎక్కువ జనాభాకు పని కల్పించే ఈ పరిశ్రమ మనుగడకు సహాయం చేయటానికి కొన్ని చర్యలు తీసుకొంది. కొన్ని పథకాలను అమలు జరిపింది. ఉత్పత్తి నాణ్యాన్ని పెంచటానికి, డిజైన్లలో అభివృద్ధిని సాధించటానికి కొనుగోలు చేసేవారికి రిబేటులద్వారా వస్త్రాల విక్రయం మార్కెట్లను సంపాదించడం లాంటి సహాయ, సదుపాయాలను ప్రభుత్వం చేసింది. అందుకు చేనేత కార్మికులు కృతజ్ఞత తెలుపుతున్నారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర విధాలుగా అవలంబించే విధానాలు వైఖరులు చేనేత పరిశ్రమ రక్షణకు గాక నాశనానికి దారి పథనానికి తీసేవిగా వున్నాయి. చేనేత పరిశ్రమ రక్షణకు సహాయకారిగా వుండే విధంగా వీటి విధానాల్లో మార్పు రావాలి.

## చేనేత కార్మికులు వినియోగిస్తున్న సూలుపై సుంకాల విధింపు

చేనేత కార్మికులు వినియోగిస్తున్న సూలుపై ఎక్సయిజు సుంకం విధించిన మొదట్లో అది నామమాత్రంగానే విధించడం జరిగింది. అదైన చేనేత పరిశ్రమ వినియోగించే సన్నరకాల సూలుపై మాత్రమే సుంకాన్ని విధించింది ప్రభుత్వం. ఎస్. ఎస్. 34 వ నెంబరు (పాత 40 నెంబరు) సూలు, దానికంటె తక్కువ నెంబర్ల సూలుపై ఎక్సయిజ్ సుంకం విధింపలేదు.

అయితే తరువాత 1964 వ సంవత్సరం కేంద్ర ప్రభుత్వపు బడ్జెట్ ప్రతిపాదనల్లో ఎస్. ఎస్. 34 వ నెంబరు. పాత 40 నెంబరు) సూలుపై ప్రభుత్వం సుంకం విధించింది. అంతట దేశంలోని అన్ని ప్రాంతాల నుండి చేనేత కార్మికుల ప్రతి నిధులు రాయబారం వెళ్ళి. ఈ సూలుపై విధించిన సుంకం వీరు చేనేత కార్మికులకు అవసరభారాన్ని కలిగిస్తుందని చేనేత పరిశ్రమకు హాని కలిగిస్తుందని. ఈ ప్రతిపాదనలను వెంటనే విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కానిఫలితం శూన్యం. 1965 వ సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనల్లో కూడా ఈ సుంకం యథావిధిగానే కొనసాగింది. ఈ సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనల్లో ఐన ఈ ఎస్. ఎస్. 34 వ నెంబరు (పాత 40 నెంబరు) సూలు పైన, అంతకంటె తక్కువ నెంబరు రకాల సూలు పైన ప్రభుత్వం సుంకం విధించకుండా పరిమించు కొంటుందని ఆశించిన చేనేత కార్మికులు నిరాశపడ్డారు. అయినా వారి ఆశలు అడియాసలే అయాయి. అంతేగాక ప్రభుత్వం యింకా ముందుకుపోయి చేనేతకార్మికులపై అదనపు భారాన్ని కూడా మోపింది. 1965-66 వ సంవత్సరం కేంద్ర ప్రభుత్వపు బడ్జెట్‌లో చేనేత కార్మికులు వినియోగిస్తున్న సూళ్ళపై వున్న సుంకాలను ఇంకా పెంచింది. అంతే గాక అదనంగా మరికొన్ని రకాల సూళ్ళపై కొత్తగా సుంకాలను విధించింది. ఇంతకు ముందువరకు ఎస్. ఎస్. 34 వ నెంబరు (పాత 40 నెంబరు) సూలుపై సుంకాన్ని విధించడమేగాక దాని మీద రకాలయిన ఎస్. ఎస్. 22 వ నెంబరు (పాత 26 వ నెంబరు) సూలుపైన అంతకుపైబడిన నెంబర్ల సూళ్ళ పైన ఇప్పుడు అదనంగా ప్రభుత్వం సుంకాలను విధించింది. గతంలో కొన్ని రకాల సూళ్ళపై విధించిన సుంకాలను దాగా హెచ్చించింది. ఈ సుంకాల హెచ్చింపులో జాళిమిల్లు పరిశ్రమను, చేనేత పరిశ్రమను మధ్య వివక్షతచూపింది. మిల్లులవాడే సూళ్ళపై 33⅓ శాతం నుండి 66⅔ శాతం వరకు మాత్రమే సుంకాల్ని పెంచడం జరిగితే, చేనేత పరిశ్రమ వాడే సూళ్ళపై 80 శాతం నుండి 400 శాతం వరకు సుంకాల్ని పెంచివేసింది

ప్రభుత్వం ఏరకం సూళ్ళపై ఏ విధంగా సుంకాల్ని విధించింది. వాటిని హెచ్చించింది ఈ దిగువ పట్టికలో చూడవచ్చు:

| సూళ్ళ నెంబర్లు | 5 కిలోగ్రాముల సూలుపెట్టెకు విధించిన సుంకం గతంలో సుంకం | హెచ్చింపు సుంకం | హెచ్చింపు శాతం |
|---|---|---|---|
| ఎస్. ఎస్. 51 అంతకుపై నెంబర్లు | 2-50 | 4-50 | 80% |
| ఎస్. ఎస్. 40 కి ఎస్. ఎస్. 50కి మధ్యరకాలు | 1-25 | 3-25 | 160% |
| ఎస్. ఎస్. 14 కి ఎస్. ఎఫ్. 39 కి మధ్య రకాలు | 0-50 | 2-00 | 301% |
| ఎస్. ఎస్. 29 కి ఎస్. ఎస్. 33 కి మధ్య రకాలు | 0-25 | 1-25 | 400% |
| ఎస్. ఎస్. 22 కి ఎస్. ఎఫ్. 28 కి మధ్యరకాలు | సుంకం లేదు | 0-25 | కొత్తగా విధించిన సుంకం |

ఈ కొత్తగా విధించినసుంకాలు గతంలో వున్నవాటి హెచ్చింపు చేనేత పరిశ్రమను గొప్పదెబ్బతీయటంలేదు. చేనేతపరిశ్రమ వినియోగించే 40 నెంబరు. అంతకు తక్కువ రకాలైన మధ్య. ముతక రకాలు దట్టపు సూళ్ళుగా వీరు, మధ్యతరగతి ప్రజలు కానుకూడా వుంటాయి. వీటిని ఉత్పత్తి చేసే చేనేత కార్మికులు అంత సిపుణులు కారు, వారి ఆదాయంకూడా చాలా తక్కువగానే వుంటుంది. నెలకు రు 30ల నుండి 45 రూపాయలవరకు మాత్రమే వీరి సంపాదన వుంటుంది.

ప్రజలబాధకంటే ఆహారం తరువాత వస్త్రాలే ముఖ్యమైనవి. ఆహార పదార్థాలు అంతకు తక్కువగా గల మరమగ్గాల యూనిట్‌ను "కాటేజ్ పవర్‌లూమ్స్"గా పక్కరించి, వాటికి పూర్తిగా ఎక్సయిజ్ సుంకాలనుండి మినహాయింపు యిచ్చింది. దీనితోమరమగ్గాలు. చేనేతమగ్గాలు ఉత్పత్తిచేసే శిల్కు, ఆర్టుశిల్కు, రేయాన్ వస్త్రాలు మధ్యేగాక. నూలు వస్త్రాలమధ్య కూడా ప్రభుత్వంవ్యత్యాసాలు తొలగించింది. మరమగ్గాలకు ప్రభుత్వం ఒక గూర్చిన ఈ పెద్ద సౌకర్యంవల్ల అవి పి ఏ టి కా ఏడు పెద్ద సంఖ్యలో పెరిగి పోతున్నాయి. అనుమతించినవి, అనుమతి తండనట్టివి మరమగ్గాలు 1960 - 61 లో దేశంలో 27 వేలు వుండగా 1964-65 నాటికి అవి లక్ష యాభైవేలకు పెరిగిపోయాయి. మరమగ్గాల ఈ పెరుగుదల చేనేత పరిశ్రమ అస్తిత్వానికే ప్రమాదంగా ఏర్పడింది.

శిల్కు, ఆర్టుశిల్కు వస్త్రాల ఉత్పత్తిలో ప్రసిద్ధి చెందిన వారణాసి (యు. పి.) కంజీవరం (మద్రాసు), మైసూరు, బెంగాలు, కాశ్మీరు, ఆంధ్ర, మహారాష్ట్ర, అస్సాం తదితరరాష్ట్రాలచేనేతకార్మికులు మరమగ్గాలు ఉత్పత్తిచేసే వస్త్రాలతో తీవ్రమైన పోటీని ఎదుర్కొంటున్నారు. వీరి పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతున్నది. ఈ మరమగ్గాలు జారాష్ట్రంలైన దాదీపైన ఉత్పత్తి చేసే శిల్కు, ఆర్టు శిల్కు వస్త్రాలు ఎక్సయిజు సుంకాలనుండి మినహాయింపబడ్డాయి.

అందుచేత మిల్లులు, మరమగ్గాలు ఉత్పత్తి చేసే వస్త్రాలపై, గతంలోవలె బట్టగా తయారయిన తర్వాతనే బట్టకీద సుంకాన్ని విధించాలి. ప్రస్తుతం అనుసరిస్తున్న దారంత్రంలో వుండగా సుంకాల్ని విధించే విధానాన్ని ప్రభుత్వం విడనాడాలి.

## ప్రభుత్వ పన్నుల విధానమే మరమగ్గాల పెరుగుదలకు కారణం

ప్రథమ పంచవర్ష ప్రణాళికప్రారంభించే నాటికి దేశంలో 18 వేలు మాత్రమే మరమగ్గాలు వుండేవి. అని ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తయ్యే నాటికి (1960-1961) 27 వేలు అయాయి 1962 లో 4 అంతకు తక్కువ గల మరమగ్గాల యూనిట్‌ను "కాటేజ్ పవర్‌లూమ్స్"గా వర్గీకరించి, అవి ఉత్పత్తిచేసే వస్త్రాలను ఎక్సయిజు సుంకానుండి మినహాయించడంలో ఈ మరమగ్గాల సంఖ్య తృతీయ ప్రణాళికాలంలో నాల్గవ సంవత్సరం (1964-65) నాటికిలక్షయాభైవేలయింది. ఈ మరమగ్గాల సంఖ్య ఇంకా పెరుగుతూనే వుంది. ప్రస్తుతం ఇవి రెండు లక్షలవరకు వుంటాయి. (వీటిలో ప్రభుత్వం అనుమతి పొందినవి, అనుమతి పొందనవి కూడా వున్నాయి.)

నాలుగు, అంతకు తక్కువ సంఖ్యగల మరమగ్గాల యూనిట్‌ను 'కాటేజ్ పవర్‌లూమ్స్'గా వర్గీకరించి. అవి ఉత్పత్తి చేసే వస్త్రాలనుఎక్సయిజ్ సుంకాలనుండిమినహాయించటమే ఈ మరమగ్గాల పెరుగుదలకు కారణం. సుంకాల మినహాయింపు అవకాశాన్ని పెట్టుబడి దారులు, మిల్లు యజమానులు, తదితరులు బాగా వినియోగించుకున్నారు. తమ పెద్ద పెద్ద పవర్ మగ్గాల యూనిట్లను, నాలుగు అంతకు తక్కువ సంఖ్య గల చిన్న చిన్న యూనిట్లగా విడగొట్టారు.

బట్టల ఉత్పత్తిలో మిల్లు పరిశ్రమకుగల సౌకర్యాలున్నప్పటికీ ఈ మరమగ్గాలు, చేనేత మగ్గాలకంటెవివిధరకాల ఉత్పాదకశక్తిగలవి.అదీగాక ఎక్సయిజు సుంకాలనుండి, పన్నులనుండి ఇవిమినహాయింపబడ్డాయి. చేనేత పరిశ్రమకు గల సౌకర్యాలన్నీ ఇవిహాక్కుకుతున్నాయి. ఈ కారణాలచేత మరమగ్గాలు చేనేత పరిశ్రమకు తీవ్ర అఘాతంగా పరిణమించాయి.

అందుచేత 'కాటేజ్‌పవర్ లూమ్స్'కు యిచ్చిన మినహాయింపులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి.

## ఎక్స్ చేనేత సహకార సంఘాలపై అదాయంపన్ను రద్దు చేయాలి

ఎక్స్ చేనేత సహకార సంఘాలు ప్రాథమిక చేనేత సహకార సంఘాల పెద రేషన్లు, ఇవి ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు సహాయ, సహకారాలందిచ్చి తోడ్పడటానికి. నేవార్పడ్డితో ఏర్పడినట్టివి. వీటికి వచ్చే లాభం ప్రాథమిక సంఘాలకు, వాటి ద్వారా ఆ ప్రాథమిక సంఘాలలోని వేలాది సభ్యులకు చుట్టుతుంది. ఏ దైనా ఒక ఎక్స్ సంఘానికి రెండు లక్షలు లాభం వచ్చినా ప్రాథమిక సభ్యులకు పంపకంలో ముప్పైది పు హా రు ఒక రూపాయి లోపే పుంటుంది. ప్రాథమిక సభ్యునికి ఇంత తక్కువగా ముప్పై ఈ లాభంపై ఆదాయం పన్ను విధించడం సమంజసం కాదు.

ఎక్స్ చేనేత సహకార సంఘాలపై ఆదాయం పన్ను విధింపు అన్యాయమే గాక వీటికి చాలా హానికరం. అందుచేత దీనిని ప్రభుత్వం ఉపసంహరించుకోగలదని ఆశిస్తున్నాము.

## చీరలు, ధోవతులు చేనేత పరిశ్రమకువెంటనే రేటాయించాలి

చేనేత వస్త్రాలు గతంలో విదేశాలకు పెద్ద ఎత్తున ఎగుమతి అయేవి. ఇవి విస్తారంగా వెళ్ళేవి ఆఫ్రికా. తూర్పు ఆఫ్రికా. అగ్నేయాసియా దేశాలకు ఎగుమతి అయేవి. అనేక కారణాలచేత మనం ఈ మార్కెట్లను పోగొట్టుకోవడం జరిగింది. పాకిస్తాన్, బర్మా, సింహళం దేశాలు భారతచేనేత వస్త్రాలకు పెంచి మార్కెట్లు. అయితే ఇటీవలి భారత - పాకిస్తాన్ సంఘర్షణ కారణంగా పాకిస్తాన్‌కు చేనేత వస్త్రాల ఎగుమతులు పూర్తిగా స్తంభించిపోయాయి. బర్మా తన దేశ చేనేతపరిశ్రమను రక్షణ కల్పించాలని భారత చేనేత వస్త్రాల దిగుమతిని నిషేధించింది. అయితే మిల్లు వస్త్రాల దిగుమతిపై ఎటువంటి విధినిషేధాలు లేవు. ఇటీవలివరకు మన చేనేత వస్త్రాలను దిగుమతి చేసుకుంటున్న సింహళ దేశంకూడా తన దేశ చేనేత పరిశ్రమకు రక్షణ కల్పించుటానికి మన చేనేత వస్త్రాల దిగుమతిని పూర్తిగా నిషేధించింది. అయితే భారత మిల్లు వస్త్రాలు దిగుమతికి అనుమతించింది.

'బ్లీచింగ్‌మద్రాస్' వంటి వస్త్రాలను దిగుమతి చేసుకొనే అమెరికాలోకూడా ఇటీవలవాటి డిమాండ్ పడిపోయింది. దీనితో ఈ రకాల బట్టనిల్వలు పెరిగిపోయాయి. ఇవి ఉత్పత్తి చేసే చేనేత కార్మికులలో నిరుద్యోగం ఏర్పడింది.

చేనేత వస్త్రాలకు విదేశాలలోగల మార్కెట్లు ఈ ఎదురూ పోవటంతోపాటు కొన్ని దేశాల్లోకూడా దిగుమతులు తగ్గటంతో చేనేత పరిశ్రమ తన వస్త్రాల విక్రయంకు పూర్తిగా తనదేశంమీద ఆధారపడక తప్పని పరిస్థితి ఏర్పడింది.

దేశీయమార్కెట్టులో చేనేత పరిశ్రమ మిల్లులు, మరమగ్గాల పోటీని ఎదుర్కోవలసి వుంది. అల్ ఇండియా హేండ్‌లూమ్ బోర్డు ఇటీవలమిల్లులు,మరమగ్గాలపై ఉత్పత్తిఅయ్యే బట్టకు చేనేత మగ్గాలపై తయారయ్యే బట్టకు గిట్టుబాటుధరలో గల వ్యత్యాసంపై వివరణ జరిగింది. దీనిలో లేని విషయం మేమంటే చేనేత మగ్గాలపై తయారయ్యే బట్ట గిట్టుబాటు ధర 11% శాతం వాటికంటె అధికంగా వుంటుందని తేలింది.

గిట్టుబాటు ధరలోవున్న ఈ వ్యత్యాసం వల్ల, దేశీయ మార్కెట్‌పై, ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడినందువల్ల, ఈచేనేత పరిశ్రమ మనుగడకు, రక్షణకు, కొన్నిరకాల వస్త్రాల ఉత్పత్తిని పూర్తిగా చేనేతపరిశ్రమకువెంటనే కేటాయించాలని ప్రభుత్వాన్ని చేనేత కార్మికులు కోరుతున్నారు.

శ్రీ అశోక్ మెహతా అధ్యక్షతలో ఎయమింపబడిన 'పవర్‌లూమ్ ఎంక్వయిరీ కమిటీ' నల్గవ పంచవర్ష ప్రణాళిక,భారతదేశ 'హేండ్‌లూమ్స్ వర్కింగ్‌గ్రూపు' రెండూ కూడా చేనేత పరిశ్రమను రంగుదీరిన ఉత్పత్తిని పూర్తిగా నిపారసు చేశాయి వర్కింగ్ గ్రూపు మరొకసిఫారసుకూడా చేసింది. 60 వ నెంబరు అంతకు తక్కువ నెంబర్ల ధోవతుల ఉత్పత్తినికూడా చేనేతపరిశ్రమకు కేటాయించాలని అని సిఫారసు చేసింది.

ఈ సిఫారసు అన్నింటినీకూడా అల్ ఇండియా హేండ్‌లూమ్ బోర్డు ఏకగ్రీవంగా ఆమోదించింది. కేంద్ర పరిశ్రమల, వాణిజ్య మంత్రిత్వశాఖకూడా ఈ సిఫారసులకు అంగీకరించింది.

అశోక్ మెహతాకమిటీ నివేదికపై కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాలు పొందుపరిచిన చిట్టా తీర్మానం ఈ దిగువ ఉదహరించడం జరిగింది.

"చేనేత పరిశ్రమకు రక్షణ కల్పించాలన్న ఉద్దేశ్యంతో కమిటీ ఈ సిఫారసులను చేసింది.

1. తొలి మిల్లులు ఉత్పత్తి చేసే ధోవతులు, చీరల ఉత్పత్తిని 1963 నాటి స్థాయికి తగ్గించాలి.

2. రంగు చీరలు ఉత్పత్తిని పూర్తిగా చేనేత పరిశ్రమకు కేటాయించాలి. నాలుగు, అంతకు తక్కువ గల పవర్ మగ్గాల చిన్న యూనిట్లుకూడా రంగుచీరలు ఉత్పత్తి చేయటానికిఅనుమతింపరాదు.

ప్రభుత్వం ఈ సిఫారసులను అంగీకరించింది. రంగుసూలుతోను. అద్దకంతోను తయారయిన రంగుచీరలు పూర్తిగా చేనేత రంగానికి కేటాయింపబడగలవు."

ఈ సిఫారసులు గత అయిదుసాలనుండి కేంద్ర మంత్రివర్గం అనుమతికొరకు వేచివున్నాయి. లక్షలాది చేనేత కార్మికుల జీవనానికి సంబంధించిన ఇంతటి ముఖ్యమైన సిఫారసులపై నిర్ణయం చేయటానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తున్నదో దురూహ్యం.

ప్రభుత్వం వెంటనే పై సమస్యలన్నిటిపై తగువర్యలు తీసుకోవాలి.

చేనేతపరిశ్రమమీద 2కోట్ల మందికి పైగా కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. దేశ జనాభాలో ప్రతీ 20 మందిలో ఒకరు చేనేత కార్మికులు. చేనేత కార్మికులు ఇంత పెద్ద వర్గమై వుండికూడా, చాలీచాలని సంపాదనైన జీవన పరిస్థితులు మెరుగైనలేకపోయిన వీరు ప్రభుత్వానికి ఎటువంటి విషమ సమస్యను కల్పించటంలేదు. ఈ వృత్తి తప్ప వీరికి జీవనవృత్తికి మరో మార్గంలేదు.

అదీగాక, ఒక ప్రణాళికకు మరొకప్రణాళికకు దేశంలో నిరుద్యోగుల సంఖ్య మితిలేకుండా పెరిగిపోతున్నది. ఈ కారణంగా కూడా చేనేత కార్మికులు వారి వంశానుగతమైన చేనేత వృత్తినే అంటిపెట్టుకొనివుండక తప్పదు. వేరొక గత్యంతరం కూడా లేదు.

కేంద్ర ప్రభుత్వం యంత్ర పరిశ్రమరంగాలైన మిల్లులకు, మరమగ్గాలకు తరుచు హెచ్చు హక్కర్యాలు. లాభాలు చేకూర్చుతున్నందువల్ల అవి బలీయమైన చేనేత పరిశ్రమకు చాలా నష్టదాయకంగా పరిణమిస్తున్నాయి. చేనేత పరిశ్రమపై వాటి చెడు ఫలితాలను ప్రభుత్వం గమనించకుండా ప్రవర్తిస్తున్నది. చేనేత కార్మికులు విద్యాగంధం లేనివారు అమాయకులు. ప్రశాంత కాంతిమయ జీవనాన్ని కాంక్షించేవారు. వీరు దేశమంతటా గ్రామీణ, బస్తీ ప్రాంతాలలో చెల్లాచెదురై వుండి. ఎంత స్వల్ప ఆదాయం వచ్చినా దానితోనే సంతృప్తి చెందుతూ కష్టాలు భరిస్తూ, అవి, తమ కర్మ, పండని, దురదృష్టమని భావిస్తూవస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో పోషిస్తున్న సమాజాన్ని స్థాపించాలని ప్రతిజ్ఞ తీసుకొంది. సమాజంలోని బలహీన వర్గాలను రక్షణ కల్పించి సాధ్యమైనంత తక్కువ వ్యవధిలో వారిని ఇతరవర్గాల స్థాయికి అభివృద్ధి చేయవలసివుంది. అయితే ఆచరణలో ఇందుకు పూర్తి విరుద్ధంగా జరుగుతున్నది. ధనవర్గాలను పరిరక్షించే విధానాలు ప్రభుత్వంచేత సమర్థించబడుతున్నాయి. దీని పరిణామమైన వీరు పేదరికాయేసు అనగు భారాలు వేస్తున్నందువల్ల అవి మరింత పెంచుతూన్నాయి.

మహారాష్ట్ర ప్రభుత్వం గతంలో చేనేత పరిశ్రమయెడల చాలా సద్భావంతో వ్యవహరించేది. తన రాష్ట్రంలో పవర్ మగ్గాలు, తొలి మిల్లులు పెద్ద సంఖ్యలో వున్నప్పటికి, అవి ఉత్పత్తిచేసే వస్త్రాలలో చేనేతవస్త్రాలు పోటీచేయరాదని వున్నందువల్ల ఇతర రాష్ట్రాలలోవలెలేకపోయినప్పటికీ రిబేటుగాక తన రాష్ట్రంలో చేనేత వస్త్రాల అమ్మకంపై రూపాయకు రెండు అణాలు రిబేటు యివ్వాలని కేంద్ర ప్రభుత్వంలో వాదించి 1953 - 54 లో దానిని మహారాష్ట్ర ప్రభుత్వం నాధించింది.

అటువంటి మహారాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో అనుసరించని విధానాన్ని అనుసరించి. చేనేత వస్త్రాలపై 1963-64 వ సంవత్సరములో అమ్మకం పన్ను భారాన్ని మోపే ప్రతిపాదనను రాష్ట్రం అలోచించి. రు. 6 లు నుండి. రు. 12 లోపల అమ్మకంపై మీదటను 5 శాతం. రు. 12 లు పైబడిన అమ్మకంపై మీదటను 10 శాతం అమ్మకం పన్ను విధించింది. అయితే చేనేత మగ్గం కంటె పవర్‌లూమ్ ఉత్పత్తి శక్తి గల మరమగ్గాల చిన్న యూనిట్లు ఉత్పత్తి చేసే వస్త్రాలపై ఈ అమ్మకంపన్ను విధించ లేదు. నాలుగు, అంతకు తక్కువగలకాటేజ్ పవర్‌లూమ్స్ యూనిట్లపై ఈ అమ్మకం పన్ను విధించలేదు. నాలుగు అంతకు తక్కువగల 'కాటేజ్ పవర్‌లూమ్స్' యూనిట్లను అమ్మకం పన్నునుండి మినహాయించడం జరిగింది.

ఈ రెండు రంగాలలో ఉత్పత్తి కాబడే వస్త్రాల గిట్టుబడిధరలోనే చాలా వ్యత్యాసం వుంటుంది. దానికితోడు కాటేజ్ మరమగ్గాలపై ఉత్పత్తిఅయ్యే వస్త్రాలకు అమ్మకం పన్నునుండి మినహాయింపు: చేనేత వస్త్రాలపై విధింపు!

దొడ్డబళ్ళాపూర (మైసూరు). సూరత్ (గుజరాత్)లలో కాటేజ్ మరమగ్గాలపై జాతీయ లోకు. ఆకర్షణీయమైన డిజైన్లతోను తయారు చేయబడ్డ శిల్కు, ఆర్టుశిల్కు వస్త్రాలు బొంబాయి మార్కెట్‌లో అమ్మకానికి వస్తున్నాయి. వీటిపై ఎక్సయిజ్ సుంకంగాని. అమ్మకం పన్నుగానిలేదు. ఈ కారణంచేత అనేక మంది చేనేత వస్త్రం అమ్మకందార్లు తన చేనేత వస్త్రాలను మరమగ్గాలమీద తయారైన వస్త్రాలుగా నమోదుచేసి విక్రయం చేస్తున్నారు. ఆ విధంగానాయి మరమగ్గాల సౌకర్యాల్ని పొందుతున్నారు.

ఈ అమ్మకంపన్ను విధింపు వల్ల దాదాపుగా 'హేండ్‌లూమ్ హౌస్'లో చేనేత వస్త్రాల అమ్మకం 21% శాతం పడిపోయింది.

చేనేత వస్త్రాలపై ఈ అమ్మకం పన్నును రద్దుచేయమని హెచ్చరించి మహారాష్ట్ర ప్రభుత్వం పట్టుపట్టిన చేనేత ప్రతినిధివర్గాలు పలుమార

# అమ్రోతి ప్రత్తి గింజల ఫ్యాక్టరీలో పేలుడు

## 25 మంది మృతి, 60 మందికి గాయాలు

అమ్రోతి, ఏప్రిల్ 26

మహారాష్ట్రలోని అమ్రోతిలో నేటి ఉదయం ఒక ప్రత్తి గింజల ఫ్యాక్టరీలో పేలుడు సంభవించిన ఫలితంగా 25 మంది మరణించారు. 60 మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఈ పేలుడు జరిగిన ప్రాంతంనుండి ఇప్పటికి 5 శవాలను వెలికి తీశారు. గాయపడి ఆస్పత్రికి చేర్చినవారిలో 20 మందిమరణించారు.

ఈ పేలుడు సంభవించిన సమయానికి 50 మందికి పైగా కార్మికులు ఆ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నట్లు తెలుస్తున్నది. వారిలో ఎంత మంది లోపల చిక్కుపడిపోయారో ఇంకా తెలియరాలేదు.

ఈ ఫ్యాక్టరీకి సమీపంలో పొలాలలో నివసిస్తున్న ప్రజలు బాంబు, ఈ పేలుడువల్ల మాని, తదితర పదార్థాలు ఎగిరివచ్చి పడినందున గాయపడ్డారు.

ఈ పేలుడు ఫలితంగా ఇట్టూ అరమైలు ప్రాంతంలో మాని, లోహపు ముక్కలు తదితర పదార్థములన్నీచెల్లాచెదురుగా నిమ్మాయి. ఫలితంగా యీ ప్రాంతంలో బీభత్సం కలిగింది.

ఈ ఫ్యాక్టరీలోని ప్రత్తిగింజల బస్తాలు ఇతర పదార్థాలు ఇంకా కాలిపోతూనే వున్నాయి.

ఈ ప్రాంతాలలో ఇంకా పేలుళ్ళు సంభవించ గలవన్న అనుమానంతో పోలీసులు ఆ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాలలోని ప్రజలు నందరినీ ఖాళీ చేయిస్తున్నారు.

అకోలా, నాగపూర్, పట్నాగ్ నుండికన్నింటికన్నా ఫైర్ ఇంజన్లు మరిటలను అర్పడానికి ఇంకా పెనుగులాడుతూనే వున్నాయి. ఈ పేలుడువల్ల కలిగినశబ్దం మైలు దూరానికి పైగా వినిపించింది. పేలుడు కారణాన్ని ఇంకారుగుగానవలసి వుంది.

# వారణాసి ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం

## నలుగురి మృతి : పలువురికి గాయాలు

అలహాబాద్, ఏప్రిల్ 26

దూసుకుపోతున్న వారణాసి ఎక్స్‌ప్రెస్ ఇంటికోని ఒక పెట్టెలో అలహాబాద్ - వారణాసినెక్షన్‌లో ఒకచోట పెద్ద అగ్నిప్రమాదం సంభవించింది. నలుగురు ప్రయాణీకులు అక్కడికక్కడే మరణించారు.

30 మందికి తీవ్రంగా గాయాలైనవి. వారిలో నలుగురి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

ప్రమాదానికి గురైన వారిని ఫూల్‌పూర్ అనుపత్రికి తరలించారు.

ఈ రైలు ఫూల్‌పూర్ స్టేషన్ విడిచి వెళ్ళిన కొద్దినేపటికే ఒక పెట్టెలో మంటలు లేచాయి. అలారం గొలుసులాగి రైలును ఆపడానికి ప్రయాణీకులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. కొందరు రైల్లోనుండి దుయటకు దూకారు. వారు తీవ్రంగా గాయపడ్డారు.

అలహాబాద్‌నుండి వైద్యసహాయక వ్యాన్ను ప్రమాద స్థలానికి పంపారు.

# సోవియట్ ప్రధాని భారత పర్యటన

మాస్కో, ఏప్రిల్ 25

సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ ఈ సంవత్సరం సెప్టెంబరులోగాని అక్టోబరులోగాని భారతదేశ పర్యటన జరపవచ్చునని తెలుస్తున్నది.

# విజయవాడలో లారీ డ్రైవరుకు 2 నెలల జైలుశిక్ష

విజయవాడ, ఏప్రిల్ 26

విజయవాడలో ఏలూరురోడ్డుపై లారీని అజాగ్రత్తగా నడిపి రిక్షాను తీసికొట్టిన లారీ డ్రైవరు శ్రీ లంబటి దాలయ్యకు నేడు విజయవాడ అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేటు రెండు నెలల జైలు శిక్ష విధించారు.

ఈనెల 6 వ తేదీన ఏలూరురోడ్డులోనున్న దక్షిణభారత హిందీ ప్రచారసభ భవనంవద్ద లారీ రిక్షాను గుద్దడంవల్ల ఫలితంగా రిక్షా డ్రైవరు శ్రీ ఈదరిగింటి భాషయ్యకు స్వల్ప గాయాలు తగిలాయి.

నేడు జరుగు అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ శ్రీ పున్నారావుగారు ఆ కేసును విచారించి లారీడ్రైవరుకు రు. 100 లు జరిమానా విధించారు. జరిమానా చెల్లించనందుకు నెలలుగా 2 నెలల జైలుశిక్ష విధించారు.

నాగార్జునసాగర్ మ్యూజియమ్‌లో ఒక శిల్పాన్ని దర్శిస్తున్న శ్రీ చాగ్లా

# ఢిల్లీలో భారత-సోవియట్ సాంస్కృతి కోత్సవాలు

## రక్షణ మంత్రిచే నేడే ప్రారంభం : మాస్కోనుంచి సోవియట్ ప్రతినిధివర్గంరాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

భారత-సోవియట్ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యాన న్యూఢిల్లీలో ఐదోరోజు భారత-సోవియట్ సాంస్కృతికోత్సవాలు యీ నెల 27 న ప్రారంభమవుతాయి. ఈ ఉత్సవాలు మే 4 వరకూ జరుగుతాయి. భారతదేశానికి చెందిన 700 మంది ప్రముఖ రచయితలు, కళాకారులు, యితర ప్రముఖులు, యీ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. వీరిలో 18 మంది కేంద్ర మంత్రులు, 12 రాష్ట్రాల గవర్నర్లు, 5 గురు రాష్ట్ర ముఖ్యమంత్రులు, 30 మంది వైస్‌చాన్సలర్లు, 50 మంది పార్లమెంటు సభ్యులు, 200 మంది రచయితలు, 30 మంది కళాకారులు, 40 మంది సంగీత విద్వాంసులు, 20 మంది నృత్యప్రదర్శకులు, 30 మంది నాటకరంగంలోని నటీనటులు, 50 మంది విద్యావేత్తలు, విజ్ఞానవేత్తలు, 20 మంది డాక్టర్లు, 30 మంది న్యాయవాదులు, 30 మంది సంపాదకులు, పాత్రికేయులు, 200 మంది యితర ప్రముఖులు వున్నారు.

ఏప్రిల్ 27 సాయంత్రం 6-30 గంటలకు జరిగే సోవియట్ కళాకారుల సంగీత నృత్య ప్రదర్శనానికి రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రారంభోత్సవం చేస్తారు.

### సోవియట్ సాంస్కృతిక ప్రతినిధివర్గం

భారత్ - సోవియట్ సాంస్కృతిక సంస్థ ఆహ్వానంమీదట, సోవియట్ సాంస్కృతిక ప్రతినిధివర్గం ఒకటి యీ రాత్రి మాస్కోనుండి భారతదేశం బయలుదేరింది.

ఈ ప్రతినిధివర్గానికి వింగ్‌డిక్ అలెక్సిపోవ్ నాయకత్వం వహిస్తున్నారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో ఈ ప్రతినిధివర్గం పర్యటించుతుంది. ఈ ప్రతినిధివర్గం గౌరవార్థం మాస్కోలోని భారత రాయబారి శ్రీ కాల్ నేటి మధ్యాహ్నం విందు చేశారు.

# 'ఐక్య సంఘటన నిర్మాణానికి ప్రజలు కృషి చేయాలి'

శ్రీ గోవిందన్‌నాయర్ ఉద్ఘాటన

ఎర్నాకులం, ఏప్రిల్ 25

కేరళలో వామపక్ష ఐక్య నిర్మాణానికి ప్రజలు కృషి జరపాలని, అలాంటప్పుడే తగినంత మెజారిటీ లభ్యమవుతుందని నేడిక్కడ భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ యం. యన్. గోవిందన్ నాయర్ కొచ్చిన్ విమానాశ్రయంలో పత్రికా విలేకరులకు తెలియజేశారు.

రాష్ట్రంలో అలాంటి ఐక్యసంఘటన మాత్రమే సుస్థిర ప్రభుత్వాన్ని యేర్పాటు చేయగలదని అయన తెలిపారు.

# భారత్ - పాక్ యుద్ధానికి మూలం అమెరికా ఆయుధాలే

## మాజీ రాయబారి గాల్‌బ్రైత్ విమర్శ

వాషింగ్టన్, ఏప్రిల్ 25

పాకిస్తానుకు అమెరికా ఆయుధ సహాయం చేసిన కారణంగానే గత సంవత్సరం పాక్-భారత దేశాలమధ్య సంఘర్షణలు సంభవించాయని, అమెరికా పాకిస్తానుకు ఆయుధ సరఫరా చేసి పుండకపోయినట్లయితే పాకిస్తాన్ సైనిక సర్వంద్వారా సమస్యం పరిష్కారానికి ప్రయత్నించి ఉండేదికాదని భారతదేశంలోని అమెరికా మాజీ రాయబారి జాన్ కెన్నెత్ గాల్‌బ్రైత్ నే డిక్కడ అన్నారు.

గాల్‌బ్రైత్ అమెరికా సెనెట్ విదేశాంగ వ్యవహారాల కమిటీలో ప్రసంగిస్తూ అమెరికా చేసే సైనిక సహాయం కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ఉద్దేశించబడింది కాని, పాకిస్తాన్ విషయంలో అక్కడి స్థానిక ప్రజలు తమ పాత కక్షలను తీర్చుకునేందుకే అమెరికా సైనిక సహాయాన్ని తీసుకుపోతున్నట్లు నిరూపితమైందని అన్నారు.

గాల్‌బ్రైత్ ఇలా అన్నారు :

"మనం చేసిన ఆయుధ సరఫరా కారణంగా గత ఆరేళ్ళ కాలంలో భారత-పాక్ దేశాలమధ్య యుద్ధం సంభవించింది. కాశ్మీర్ సమస్య మరిచిపోకుండను గురించిగాని, కాశ్మీరుపై పాకిస్తానుకు గల హక్కులను గురించి గానినేనుమాట్లాడటంలేదు. మనంపాకిస్తానుకు అయుధాలను సప్లయి చేసి వుంటకపోతే, పాకిస్తాన్ సైనిక పరిష్కారానికై ప్రయత్నించి ఉండేది కాదు."

"ఇంకా విభ్రాంతి కలిగించే విషయం మేమిటంటే, ఏ సోవియట్ దేశ ప్రజలకు వ్యతిరేకంగానైతే ఈ ఆయుధ సరఫరా కావించామో వారే భారత - పాక్ సంఘర్షణలను నివారించేందుకు ముందుకు వచ్చి ఒప్పందాన్ని సాధించారు."

అభివృద్ధి చెందుతున్న దేశాలకు అమెరికాచేసే సైనిక సహాయంలో దాగా కోత

# కామన్వెల్తు సభ్యత్వంపై లోక్‌సభలో పలువురు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

భారతదేశంపట్ల ఆంగ్లో-అమెరికన్ వైఖరిదృష్ట్యా కామన్వెల్తులో మన సభ్యత్వం గురించి పునరాలోచన జరగాలని యీరోజు లోక్‌సభ విదేశాంగశాఖ పద్దులపై జరిగిన చర్చ సందర్భంలో శ్రీయుతులు యస్. సి. ఛటర్జీ, హేంబారువా ప్రభృతులు డిమాండు చేశారు.

తూర్పు జర్మనీని, ఇజ్రాయిల్‌ను కూడా గుర్తించాలని కొందరు ప్రతిపక్షసభ్యులు, మరికొందరు కాంగ్రెస్ సభ్యులు డిమాండు చేశారు.

ఆఫ్రికా-ఆసియా దేశాలలో మన సంబంధాలను మరింత గట్టిపరచుకోవాలని చాలా మంది సభ్యులు పొక్కి చెప్పారు.

చైనాలోగాని, పాకిస్తానులోగాని రాజీయోధనే కూడదని హోమ్ న్యాయశాఖ మంత్రి శ్రీ అశోక్‌సేన్ సహా యిచ్చారు. అరెండు దేశాల విషయంలో ఎలాంటి ధ్రువులు పెట్టుకోరాదు. అని అంగ్లో ఇండియన్ నామినేటెడ్ సభ్యులు శ్రీ ఫ్రాంక్ ఆంథోని చెప్పారు.

పాకిస్తాన్‌తో చేసిన విధంగానే చైనాలో గూడా సమాధాన కృషి జరగాలని, అది సాధ్యమేనని శ్రీ యస్. సి. ఛటర్జీ (ఇండిపెండెంట్) చెప్పారు.

# పాక్ ప్రజలు అమెరికాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారట

## పాక్-చైనా సంబంధాల గురించి పెకింగ్ రేడియో ప్రసారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

చైనామన్యతిరేకింపదానికి భారతదేశంతో చేతులు కలపవలసినదని అమెరికా రక్షణ మంత్రి మాక్నమారా ఇటీవల పాకిస్తానుకు చేసిన సూచనను పాక్ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తారని పెకింగ్‌రేడియో నేడు పేర్కొన్నది.

భారత - పాక్ దేశాలు సమాధానపడిన పాకిస్తాన్ చైనాలో జట్టు కట్టడానికి ఇతర కారణాలేమీ ఉండవని మాక్నమారా ఈ నెల 20 వతేదీన అమెరికా సెనేట్ విదేశాంగసంబంధాల కమిటీతో చెప్పినట్లు ఈ రేడియో పేర్కొన్నది.

అమెరికా పాలకులు శాంతి దూతల్లా నటిస్తూ, ప్రమాదకరమైన, అక్రమమైన కుతంత్రాలతో పాక్-భారత దేశాలను రాజీపడకుండా చేసే విజ్ఞప్తులను పాక్ ప్రజానీకం మోసపోవని రాబట్టిండినుండి చెబుతూనే ఒక పత్రిక సంపాదకీయం రానివట్లు ఈ రేడియో ఉపహరించింది.

పాక్-చైనా మైత్రి ఏదో అవసరంకొద్దీ ఏర్పడిందిగాదని ప్రతి పాకిస్తాన్ పౌరుడికి తెలుసు, ఈ మైత్రి శాశ్వతం. అని ఈ సంపాదకీయం పేర్కొన్నది.

మరొక పాక్ దినపత్రిక 'మార్నింగ్ న్యూస్' సంపాదకీయాన్నిగూడా పెకింగ్ రేడియో ఉపహరించింది.

పాకిస్తాన్ దూరప్రదేశాలు గురైనదాంలో చైనా, పాకిస్తానుకు గట్టి సహాయం చేసిందనీ, ఆఫ్రో ఆసియా దేశాలను తన చెప్పుచేతలక్రింద ఉంచుకోవాలని అమెరికా కాంక్షలను చైనా పెద్ద ప్రమాదకరంగా పరిణమించినందుకే చైనా చుట్టూ ఒక విద్రోహ వలయాన్ని సృష్టించడానికి అమెరికా ప్రయత్నిస్తున్నదన్న విషయం పాకిస్తాన్‌కు తెలుసునని ఈ పత్రిక రాసింది.

# ట్రాఫిక్ నిబంధనలను నేర్చుకుంటూ ప్రాణం పోగొట్టుకున్న విద్యార్థులు

అన్నె (డెన్మార్క్), ఏప్రిల్ 25

రహదారి భద్రత నిబంధనలను గురించి నేర్చుకుంటున్న ఒక పాఠశాల విద్యార్థుల బృందంమీదుగా ఒక వాన్ దూసుకుపోవడం ఫలితంగా 11 మంది విద్యార్థులు దుర్మరణం చెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు.

వారికి రోడ్డు నిబంధనలనుగురించి బోధిస్తున్న ఉపాధ్యాయుడు వైతం తీవ్రంగా గాయపడ్డారు. విద్యార్థులందరు 7, 8 సంవత్సరాల లోపువారే. రోడ్డుకు ఇరువైపుల ఉపాధ్యాయుడు బోధిస్తున్న సమయంలో ఒక వాన్ రోడ్డు మీద నుండి దూసుకు వచ్చి పేవ్‌మెంట్ మీద నిలిచివున్న విద్యార్థులమీదికి వెళ్ళింది. ఈ వాన్ డ్రైవరు తప్పుత్రాగి కారు తోలుతున్నట్లు నిర్ధారణ అయిన వెంటనే అతన్ని అరెస్టు చేశారు.

# ఢిల్లీలో వామపక్ష పతిపక్ష పార్టీల సమావేశం

## ఐక్యసంఘటన నిర్మాణంకోసం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

దానున్న సాధారణ ఎన్నికలలో సాధ్యమైన ఎక్కువ స్థానాలలో కాంగ్రెసును యేవిధంగా ఓడించాలో ఆలోచించేందుకు నేడు ఢిల్లీలో 9 వామపక్ష ప్రతినిధుల సమావేశం జరిగింది.

ఎన్నికలలో ఐక్యంగా పోరాడేందుకు ఒక అవగాహనకు రావడానికి వామపక్ష నాయకులు అనేక ప్రత్యామ్నాయాలను చర్చించారు.

సమావేశంలోపల్చిన అనేక సంశయాలను నడ్యుక్యులేటు చేయడానికి, ఆగ్రాలో బొంబాయిలో మరో సమావేశం జరపడానికి వారు నిర్ణయించారు.

ఈ సమావేశంలో వామపక్ష పార్టీలమధ్య సీట్లపంచికీ, కనీస ఉమ్మడి కార్యక్రమం యీ పద్ధతి అభివాద హద్దులదరికే పరిమితమయి వుండాలనా లేక యితర ప్రతిపక్ష పార్టీలనుకూడ ఆహ్వానించాలనా అనే అంశాలను సమావేశం పరిశీలించింది.

శ్రీయుతులు జ్యోతిబాసు, ఏ. సుందరయ్య, డాక్టరు జి. అధికారి, రజేశ్వర్ పండ, రిపబ్లికన్ పార్టీ కమ్యూనిస్టు పార్టీకి చెందిన లక్ష్మీదాసులు బోజరయిసవారిలో వున్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, మహాగుజరాత్ జనతా పరిషత్, ప్రజాసోషలిస్టుపార్టీ, రిపబ్లికన్ కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రతినిధులు సమావేశంలో పాల్గొనలేదు. అయితే వారిలో శ్రీయుతులు సుందరయ్య, జ్యోతిబాసు, త్రిదీప్ చౌధురీలు చర్చించారు.

# అస్సాంలో మోటార్ వాహనాల నిరవధిక సమ్మె

షిల్లాంగ్, ఏప్రిల్ 25

అస్సాం ప్రభుత్వం మోటారు వాహనాలపై పన్నులు పెంచినందుకు నిరసనగా నేటినుండి లారీలు, టాక్సీలు, అన్ని ప్రైవేటు వాణిజ్య వాహనాలు నేడు నిరవధిక సమ్మె ప్రారంభించాయి.

నిరవధిక సమ్మె జరపవలసిందిగా అస్సాం మోటారు రవాణా యజమానుల సంఘం యిచ్చిన ఆదేశానుసారంగా రాష్ట్రంలో వేలాదిగా వాహనాలు నిలిచిపోయాయి.

సమ్మె శాంతియుతంగా జరుగుతున్నట్లు పోలీసువర్గాలద్వారా తెలియవచ్చింది.

ప్రైవేటువాహనాలు, ప్రభుత్వపన్నులు, వాహనాల రాకపోకలు మామూలుగానే వున్నాయి.

# దొంగ కరెన్సీ నోట్ల ముద్రాపకుల అరెస్టు

## కేరళలో

అలెప్పి, ఏప్రిల్ 25

దొంగ కరెన్సీనోట్లను ముద్రిస్తున్నారనే అనుమానంపై యిద్దరిని 40 మైళ్ళ దూరంలోనున్న చెంగన్నూరువద్ద పోలీసులు యిరువు పన్నులను కష్టడీలోకి తీసుకున్నారు. వారివద్ద నొక్క దొంగ కరెన్సీ నోట్లు కూడా దొరికాయి.

# ఒరిస్సాలో ఆకలి చావులు

## అసంఖ్యాకంగా వున్నాయని తిరుగుబాటు కాంగ్రెసు నాయకుని ప్రకటన

భువనేశ్వర్, ఏప్రిల్ 26

ఒరిస్సా రాష్ట్రంలోని కరువు ప్రాంతాల్లో అసంఖ్యాకంగా ఆకలిచావులు సంభవిస్తున్నాయని రాష్ట్ర తిరుగుబాటుకాంగ్రెస్ వాదుల రాష్ట్రకమిటీ అధ్యక్షుడు, ప్రస్తుత కాసన సభ్యుడు శ్రీ పవిత్ర మోహన్ ప్రధాన్ నేడిక్కడ వెల్లడించారు.

శ్రీ ప్రధాన్ రాష్ట్రంలోని కరువు ప్రాంతాలలో 12 రోజులపాటు పర్యటించి నేడిక్కడికి వచ్చారు.

కంధామాల్, బోలంగిర్, సంబాల్‌పూర్, ధెంకనల్ జిల్లాలో కనీసం 17 మంది ఆకలి చావులకు బలి అయ్యారని తాను పరిశీలించి నిర్ధారించుకొన్నానని అయన ఇక్కడ విలేకరులతో చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రంలో ప్రస్తుత కరువుపై దూసపులు కృత్రిమంగా సృష్టించేవేనని, కాసనసత్యులు కాసనసభలోనూ, బయటాకూడ గత సంవత్సరం అల్లోబడు, సవరబడు మూసాల్లోనే ప్రభుత్వానికి హెచ్చరికలు చేశారని ఆ హెచ్చరికలను ప్రభుత్వం దృష్టిలోకి తీసుకొని వుంటే పరిస్థితి ఇంత తీవ్రతరం ధరించి వుండేది కాదని అయన అన్నారు.

ఈ కరువు ప్రాంతాల్లో సుమారు పదిహేను మంది ప్రజలు, ప్రత్యేకించి వ్యవసాయ కార్మికులు 6, 7 రోజులవరకనగా ఆకలి, దుంపలు ఉడక వేసుకొని తింటూ వుండడం తాను కండ్లార చూచానని అయన అన్నారు.

# ఉత్తర వియత్నామ్‌చే ప్రతిరోజూ 2 అమెరికా విమానాల కూల్చివేత

## వాషింగ్టన్ పాలకుల కంగారు

సైగాన్, ఏప్రిల్ 26

ఉత్తర వియత్నాంపై దాడి చేయడానికి పెడుతున్న అమెరికన్ యుద్ధ విమానాలు అధిక సంఖ్యలో కూల్చివేయబడుతున్నందుకు అమెరికా పాలక వర్గాలలో కంగారు బయలుదేరింది.

ఇరవయిందు ఉత్తరవియత్నాం సైనికదళాలు అమెరికావిమానాలను, మిగతా విధ్వంసక శకటాలను కూల్చారా లేక మిస్సైలరా కూల్చారా అన్న విషయాన్ని తాము ప్రకటించబోమని అమెరికా సైనికాధికారులు నిన్న ఇక్కడ తెలిపారు.

గతవారం రోజులలోపు తన ఉత్తరవియత్నామ్ సైనిక దళాలచే అమెరికన్ 10 విమానాలు కూల్చివేయబడినవని అమెరికా సైనికాధికారులు ప్రకటించారు.

ఒక వారంలో యిన్ని విమానాలను అమెరికా కోల్పోవడం అపూర్వమని ఇక్కడ అభిజ్ఞవర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు.

ఉత్తర వియత్నామ్‌పై దాడులలో అమెరికా సగటున రోజుకి 2 విమానాల చొప్పున కోల్పోతున్నది.

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా విమాన దాడులు పరింత తీవ్రమవుతున్నాయి. శత్రు దాడులను ఎదుర్కొనడానికి, ఉత్తర వియత్నామ్‌కు చెందిన మిగ్ విమానాలు అకాశయుద్ధానికి సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా, దక్షిణ వియత్నాంలో వియత్నాం గెరిల్లాలు శత్రువులపై తమ దాడులను తీవ్రతరం చేస్తున్నారని సైగాన్‌కు చేరుతున్న వార్తలు తెలుపుతున్నవి.

# 'వియత్నాం సమస్యను దేశప్రజలే పరిష్కరించాలి'

## విదేశీజోక్యంసహించబోమని హోచిమిన్ ఉద్ఘాటన

హనోయ్, ఏప్రిల్ 25

"జెనీవా ఒప్పందం నిర్దేశించిన ప్రకారం వియత్నాం సమస్యను ఎలాంటి విదేశీజోక్యం లేకుండా వియత్నాం ప్రజలే పరిష్కరించుకోవాలి" అని ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హోచిమిన్ నేడు ఉద్ఘాటించారు.

ఉత్తర వియత్నాం జాతీయ కాసనసభ మూడవ సమావేశం ప్రారంభంలో హోచిమిన్ ఉపన్యసిస్తూ ఇంకా ఇలా అన్నారని ఉత్తరవియత్నాం వార్తాసంస్థ ప్రకటించింది.

"అమెరికా, దక్షిణవియత్నాంలోని దాని తుప్పగ్రహ సైన్యాలను వ్యతిరేకంగా అవి దక్షిణ వియత్నాంలో సాగిస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని అంతం చేయడానికి ఉత్తర వియత్నాంలో సాగిస్తున్న విధ్వంసక యుద్ధాన్నితక్షణమేనిలిపివేయడానికి అంతంచేయడానికి దమన సాగిస్తున్నహోరాటానికిసహాయ సహకారాలను అందిస్తున్న దోషరిక్త చేతులను మన దేశం కృతజ్ఞత తెలుపుతూ వుంది."

ఉత్తర వియత్నాం ప్రతిఘోరాటం అత్యంత తీవ్రతరం జరుగుతుందనీ, ఇది అత్యంత జటిలమైన పోరాటమనీ అయన చెప్పారు.

# అమెరికా గూఢచారి సంస్థ దారుణ చర్యలు

## 'న్యూయార్క్ టైమ్స్' వెల్లడించిన రహస్యాలు

న్యూయార్క్, ఏప్రిల్ 26

ప్రపంచ వ్యాపితంగా అమెరికా గూఢచారి సంస్థ సాగిస్తున్న దారుణమైన చర్యలను కొన్నింటిని "న్యూయార్క్ టైమ్స్" నేడు వెల్లడించింది.

1950 లో విమానాలద్వారా ఉత్తర బర్మా అడవులలో కొమింగ్‌టాంగ్ మూక సైనికులను దింపింది ఈ గూఢచారి సంస్థే. కొమింగ్‌టాంగ్ సైనికులను బర్మాలో ప్రవేశపెట్టడంద్వారా చైనాను రెచ్చగొట్టడం ద్వారా చైనా దళాలు రెండోసారి చేయదచ్చునని, అప్పుడు బర్మా అమెరికా రక్షణను అర్థించక తప్పని ఎరిస్థితి ఏర్పడుతుందని అమెరికా గూఢచారి సంస్థ ఈ పని చేసినట్లు ఆ పత్రిక వివరించింది.

అధ్యక్షులు నాజర్ మొదట కజిప్టులో అధికారంలోకి వచ్చినప్పుడు, అమెరికా గూఢచారి సంస్థకు చెందినప్పటికి నాజర్ ప్రధాన సంహారకుడుగా వారు గురిగాడనినూనా ఆ పత్రిక పేర్కొన్నది.

అయితే, అమెరికా గూఢచారి సంస్థ భారత ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూను హత్య చేయించడానికి ప్రయత్నించిన మాట మాత్రం నిజం కాదని ఆ పత్రిక పేర్కొన్నది.

ఫ్రెంచ్ జనరల్ డామినో సూన్ అధికారం లోకి రావడానికి తోడ్పడ్డారని ఆ పత్రిక వివరించింది.

అర్జెంటీనా మొదట కజిప్టులో అధికారంలోకి వచ్చినప్పుడు, అమెరికా గూఢచారి సంస్థకు చెందినప్పటికి నాజర్ ప్రధాన సంహారకుడుగా వారు గురిగాడనినూనా ఆ పత్రిక పేర్కొన్నది.

అయితే, అమెరికా గూఢచారి సంస్థ భారత ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూను హత్య చేయించడానికి ప్రయత్నించిన మాట మాత్రం నిజం కాదని ఆ పత్రిక పేర్కొన్నది.

# భారత ప్రధానితో బెనిడిక్టోవ్ భేటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

భారతదేశంలో సోవియట్‌రాయబారి ఐ. ఎ. బెనిడిక్టోవ్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొని 20 నిముషాలపాటు చర్చించారు.

అయన యీరాత్రి సోవియట్ నుండి బయల్దేరివెళ్ళారు.

# మెండరు నోటీసు

తి 30-4-1966 న రేపు సా॥ సాయంత్రం 4 గంటలకు వాయిదా పడ్డట్టు సమావేశ నిమిత్తం నోటీసు ఇచ్చినట్లు మెండర్లు యీ దిగువ సంతకము చేసినవారిచే స్వీకరించబడి, అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు రెండవ ఒకటి సమావేశం జరుగు నిమిత్తం తు. 100-00 లు తరావిస్తు రెండవదిగా, మిగతావిషయములు కార్యాలయము పని నేయుచేళలుండు రెండు రూపాయలు.

(సం) యమ్ పుల్లయ్య
స్పెషల్ ఆఫీసరు
తమిళ మంచాయతీ కార్యాలయము
తి 21-4-1966

# ప్రకటన

పశ్చిమ గోదావరిజిల్లా వైరుపట్టణం నుండి 20,000 దస్తులు బంగారు రేగు (L. O. 16) ధాన్యపు విత్తనములను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారు ధాన్యపు Maximum price control order క్రింద నిర్ణయించిన రేటు చొప్పున మా, స్పెషిఫికేషనులప్రకారమున్నూ, మధ్యప్రదేశ్ గవర్నమెంటు ఆఫీసర్లచే జరుపబడిన 80% Germination test రు లోబడియున్ను ద్వారా భారతీయ ఆహార సంస్థ తరఫున నేకరించి, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి ఎగుమతి చేయుటకు ఏజెంట్లు నియమింపబడుదురు. ఏజెంట్లుగా నియమింపబడువారు సరుకును F. O. R దెబరకే ఇవ్వవలయును. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారిచే నిర్ణయింపబడి, ప్రస్తుతము అమలులో వున్న సంచి రేటును, రవాణా ఛార్జీలు ఏజెంట్లకు ఇవ్వబడును. ఈ ఛార్జీలు కాక క్వింటాలు 18 రు. 9-00 చొప్పున మార్జిను యివ్వబడును. ధాన్యముమీద ఏజంటు చెల్లించవలసిన Purchase tax భారతీయ ఆహార సంస్థ బట్టిచేయును. పై షరతులకు లోబడి ధాన్యపు విత్తనములు సేకరించి, కాల్పొరేషన్ ద్వారా మధ్యప్రదేశ్ గవర్నమెంటుకు ఎగుమతి చేయగోరుతాను. ఎంత ధాన్యమును కొని సప్లయి చేయుదునో తెలియపర్చుదు. పశ్చిమ గోదావరి జిల్లా మేనేజరుగారికి వెంటనే దరఖాస్తులు పంపవలయును.

కె. సత్యనారాయణ,
డిస్ట్రిక్ట్ మేనేజరు,
ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా,
తాడేపల్లిగూడెం.

# దక్షిణాది రాష్ట్రాల మధ్య విద్యుత్ మార్పిడికి 'గ్రిడ్'

## వచ్చే ఏడు ప్రారంభమౌతుందని శ్రీ కె.ఎల్.రావు ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 25

విద్యుచ్ఛక్తి కొరతను తీర్చడానికి దక్షిణాది రాష్ట్రాల మధ్య విద్యుత్ మార్పిడికి ఒక 'గ్రిడ్'ను ఏర్పరచడానికి దక్షిణాది రాష్ట్రాల విద్యుత్‌బోర్డు సమావేశం నే డిక్కడ నిర్ణయించింది.

ప్రణాళికాలోపంవల్లనే విద్యుత్ కొరత ఏర్పడిందని కేంద్ర జల విద్యుత్‌శాఖా మంత్రి డా॥ కె. ఎల్. రావు నే డిక్కడ వాణిజ్య మండలి సమావేశంలో వెల్లడించారు.

దక్షిణాది రాష్ట్రాలదృష్ట్యా ఏ రాష్ట్రంలోనైనా విద్యుత్‌కొరత ఏర్పడితే మిగులు రాష్ట్రంనుండి ఆ కొరతను తీర్చేందుకు అనుకూలత్తవిద్యుత్‌ప్రసారలైన్లనునిర్మించాలని దక్షిణాది రాష్ట్రాల విద్యుత్‌బోర్డు సమావేశం నిర్ణయించింది. ఈ బోర్డులో ఆంధ్ర, కేరళ, మద్రాసు, మైసూరు రాష్ట్రాల విద్యుత్ బోర్డులు ఉన్నాయి.

నేటిసమావేశానికిదక్షిణాదినలుగురాష్ట్రాల విద్యుత్‌బోర్డుల ఛైర్మన్‌లు, చీఫ్ ఇంజనీర్లు, కేంద్రజలవిద్యుత్ కమిషన్ ప్రతినిధి హాజరైనారు. ఈ సమావేశాన్ని కేంద్ర జల విద్యుత్ శాఖామంత్రి డా. కె. ఎల్. రావు ఏర్పాటు చేశారు.

సమావేశానంతరం శ్రీ కె. యల్. రావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కొత్తగూడెం, శరావతి, నైవేలీ విద్యుత్కేంద్రాల విస్తరణ పథకాలు, తుంబా విద్యుత్కేంద్రం పూర్తి అయినప్పుడు 1966-67 ప్రాంతానికి విద్యుత్ కొరత పెద్దగా ఉండదని చెప్పారు. రాష్ట్రాలమధ్య విద్యుత్ మార్పిడికి సంబంధించిన అరు విద్యుత్ లైన్లనిర్మాణానికిఅత్యంత ప్రాధాన్యం ఇవ్వబడుతుందనీ, వీటినిర్మాణం సాధ్యమైనంత త్వరలో పూర్తి అవుతుందని తాను అనిస్తున్నానని ఆయన అన్నారు. కేరళ మద్రాసు విద్యుత్ వ్యవస్థను కలుపడానికి కేరళలోని పందా నుండి; నుదాసులోని మధురవరకూ 220 కిలోవాట్ల విద్యుత్‌లైన్ నిర్మించబడుతుంది. శరావతి-హుబ్లీ-మునీరాబాద్ మధ్య 220 కిలోవాట్ల లైను నిర్మించబడుతుంది. ఈ లైను ఆంధ్రా హైదరాబాదు రాష్ట్రాల మధ్య సంబంధాలను ఏర్పరుస్తుంది. ఆంధ్రా మద్రాసు విద్యుత్ వ్యవస్థను కలుపడానికి వీలుగా కడప - సింగరాయపేటల మధ్య 220 కిలోవాట్ల విద్యుత్ లైను నిర్మించబడుతుంది. షిమోగా - మంగుళూరు మధ్య 220 కిలోవాట్ల లైను, షాదాద్, హైదరాబాద్‌ల మధ్య 110 కిలోవాట్ల లైను నిర్మించబడతాయి.

షాదాద్ వద్ద అసోషియేటెడ్ సిమెంట్ కంపెనీ ఉత్పత్తిజేయుచున్న అదనపు విద్యుచ్ఛక్తిని హైదరాబాద్‌కు సరఫరా చేయడానికి అదనంగా 220 కిలోవాట్ల విద్యుత్ లైను నిర్మించబడుతుందని ఆయన చెప్పారు. ఈ విద్యుత్ లైనును ఏ పాయింట్‌వద్ద కలుపవలసినది కేంద్ర జల విద్యుత్ కమిషన్ పరిశీలిస్తుంది. ఈ అరు లైన్లను ప్రణాళికేతర పథకాల్రింద మంజూరు చేశారు. తమతమరాష్ట్రాలలో లైన్లనిర్మాణం వ్యయాన్ని ఆయా రాష్ట్రాలే భరిస్తాయి. ఈ లైన్లు ఈ సంవత్సరం డిసెంబరు అఖరు నాటికి, వచ్చే సంవత్సరం మార్చి అఖరుకూ పూర్తి అవుతాయని శ్రీ కె. ఎల్. రావు చెప్పారు.

### వాణిజ్యమండలి కార్యవర్గ సమావేశంలో ప్రసంగం

కేంద్ర జలవిద్యుత్‌శాఖామంత్రి శ్రీ కె. ఎల్. రావు నే డిక్కడ వాణిజ్యమండలి సమాజ కార్యవర్గసమావేశంలో ప్రసంగిస్తూ విద్యుచ్ఛక్తి అభివృద్ధి పథకాలకు ప్రణాళికా కేటాయింపుల్లో కోతపెట్టే ఉన్నతవర్గాల ధోరణికి విచారం ప్రకటించారు. ఈ ధోరణి మన దేశంలో విద్యుచ్ఛక్తి అభివృద్ధికి ఎక్కువగా నష్టం కలిగిస్తుందన్నారు. ఘనదేశంలో నెలకొల్పిన విద్యుదుత్పాదక శక్తి మొత్తం బ్రిటన్‌తో పోల్చినప్పుడు మూడో పంచ వార్షిక ప్రణాళిక పున్నదశ, మన దేశం విద్యుదుత్పత్తిలో ప్రారంభ దశలోనే వున్నదనీ ఆయన చెప్పారు. విద్యుదుత్పత్తి దాదాపు నాలుగింతలు ఉన్న దేశంలో విద్యుత్ లోడ్ సర్వే జరపడం అర్థరహితమన్నారు.

ప్రతి సంవత్సరం విద్యుదుత్పత్తిని రెట్టింపు చేయడం మినహా ఎట్టి సౌకర్యం కల్పించడంలేదన్నారు. దేశావసరాలకుసరితాంశమైన తీవ్రతంలేనన్నారు.

విద్యుదుత్పత్తిపంపిణీ ఒకకేంద్రపంపిణీ యూజమాన్యంలో ఉండడం అవసరమని చెప్పారు. అయితే తమహక్కులనే ప్రధానంగా చూచుకొన్న రాష్ట్రాలు ఇందుకు అంగీకరించడం పోయిన్న నన్నారు. ప్రజా సామ్యం అంటే తప్పుకు అవగాహన ఉన్నదని చెప్పారు. ఒక కేంద్ర సంస్థ యాజమాన్యాన విద్యుదుత్పత్తి జరిగితే దాదా మొత్తం పొదుపు అవుతుందని దీనివల్ల విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గించాయనీ, సమర్థత పెరుగు తుందనీ అయిన అన్నారు. విద్యుత్ రేట్లు దేశమంతటా ఒకే విధంగా వుండాలన్నారు.

ప్రస్తుతం వ్యవసాయానికి దేశంలో ఉత్పత్తి అవుతున్న విద్యుచ్ఛక్తిలో కేవలం ఐదు శాతం ఆంధ్రప్రదేశ్ ఉపయోగించబడుతున్నదనీ, కనీసం 30 శాతం విద్యుచ్ఛక్తినైనా వ్యవసాయానికి కేటాయించాలనీ ఆయన అన్నారు. పరిశ్రమల రంగంలో వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్ రేట్లు దాదా హెచ్చుగా వున్నాయని చెప్పారు. పరిపాలన, యాజమాన్య సామర్థ్యాన్ని పెంచి విద్యుత్ రేట్లను తగ్గించేందుకు లోపభూయిష్ఠమైన విద్యుత్ పంపిణీ వ్యవస్థను సరిదిద్దవలసినదిగా ఆయన ఇంజనీర్లకు విజ్ఞప్తి చేశారు.

విద్యుచ్ఛక్తి అభివృద్ధి పట్ల క్రియాశీల దృక్పథం అవసరమని విజ్ఞప్తి చేశారు. దేశంలో వ్యవసాయ రంగం, పరిశ్రమల అభివృద్ధికి విద్యుచ్ఛక్తి మూలాధారమని గ్రహించాలనీ, ఇది మాత్రమే దేశాన్ని ముందుకు కొనిపోగలదని ఆయన అన్నారు.

విద్యుత్ పరిశోధనకు ఎక్కువఅవకాశాలు ఉన్నాయనీ మన యువ ఇంజనీర్లు దాదా శక్తివంతులనీ, వారు పరిశోధన ఫలితాలను అవరణలో పెట్టాలనీ ఆయన అన్నారు.

# బిట్రగుంట స్టేషన్‌లో 101 సంచుల బియ్యం పట్టివేత

నెల్లూరు, ఏప్రిల్ 24

రేణిగుంట - కాకినాడ ప్యాసింజరైలులో బిట్రగుంట స్టేషన్‌వద్ద టిక్కెట్టు ఎగ్జామినర్ 101 సంచుల బియ్యాన్ని పట్టుకొన్నారు.

ఈ బియ్యాన్ని ఒక మహిళతోసహా 21 మంది ఇతర జిల్లాలకు దొంగతనంగా తరలిస్తూవుండగా పట్టుకొన్నారని తెలుస్తున్నది. వీరందరినీ మెజిస్ట్రేటు విచారించి 30 నుండి 60 రూపాయలవరకు శిక్ష వేశారు.

# ఫాక్టరీలలో వినిమయ సహకార స్టోర్సులు

## కేంద్ర ప్రభుత్వ పథకం

అలహాబాదు, ఏప్రిల్ 24

మూడు వందలమంది కార్మికులకు పైగా వున్న ఫ్యాక్టరీలలో వినిమయ సహకార స్టోర్సులు తెరవడానికి కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని తయారు చేసిందని కేంద్ర కార్మిక శాఖ ఉపమంత్రి షాన్ వాజ్ ఖాన్ నే డిక్కడ అన్నారు.

నే డిక్కడ కార్మికసంక్షేమ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ ఖాన్ ప్రతి కార్మికుడు యీ సహకార స్టోర్సులో 10 రూపాయల భాగాన్ని కొని సభ్యుడుగా చేరవచ్చునని సభ్యుల ప్రావిడెంటు ఫండునుండి యీ డబ్బు తీసుకోబడుతుందని అన్నారు. కార్మికులు పెట్టిన పెట్టుబడికి సమానంగా యజమాని పెట్టుబడి పెట్టవలసి వుంటుందని ఆయన అన్నారు.

సహేతుకమైన ధరలకు కార్మికులకు కావలసిన వస్తువులుదొరుకుతాయనిఅన్నారు.

# ఆంధ్రలో మరొక 51 మంది డిటెన్యూల విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 25

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి చెందిన మరొక 51 మందిని విడుదలచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీచేసింది.

వీరితో ఇప్పటివరకు విడుదలైన వారి సంఖ్య 168 కి పెరిగింది. ఇంతకుముందు నాలు జిల్లాలు మొత్తం 117 మంది విడుదల కావడం.

మార్క్సిస్టు కమ్యూనిస్టులలో ఇంకా 50 మందికి పైగా నిర్బంధంలో ఉన్నారు.

ఈ క్రింద పేర్కొన్న 51 మంది విడుదలకు రాష్ట్రప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీచేసింది.

వీరిలో ఇద్దరు శాసనసభ్యులు - శ్రీ ఎన్. వెంకటస్వామి, శ్రీ గంజి రామారావుగారలు ఉన్నారు.

మిగిలిన వారి పేర్లు ఇవి:

శ్రీయుతులు ఎన్. వి. భాస్కరరావు, టి. సత్యనారాయణ (హైదరాబాద్) గోపందప్పనాయుడు, దండే సుబ్బన్న, వాసుదేవరెడ్డి (కడప), ఎన్. వెంకటరావు, నరెళ్ళ రామారావు (తూర్పుగోదావరి), గారపాటి సత్యనారాయణ సీనియర్), గారపాటి సత్యనారాయణ (జూనియర్), మైలవరపు రామారావు (పశ్చిమగోదావరి).

శ్రీయుతులుకోంగరకోటయ్య,సింహాద్రిశివారెడ్డి,రావిహైహారావు, అంబటిఆంజనేయులు, కొల్లా సుబ్బారెడ్డి, కొప్పు కపలయ్య, జి. శివనీలారెడ్డి, కొప్పుల ఫిలిప్స్, కొండ్రగుంట వెంకటేశ్వర్లు, పసుపూరి నాగేశ్వరరావు, సరహరిసెట్టి వెంకటస్వామి, వేమూరి సుబ్బారావు (గుంటూరు), వి. నాగేశ్వరరావు, టి. వి. ఆర్. చంద్రం (ఖమ్మం), గంజి రామారావు, ఎలిసెట్టి నాగభూషణం, ఏ. వి. సుబ్బారావు, అల్లూరి శ్రీనన్నారాయణ, మూరిపనేని శేషగిరిరావు, ఉప్పలేటి ప్రసాదరావు, బూరాడ సీతారామయ్య, ఎం. పోతరాజు, మల్నీడి హనుమంతరావు, ఎం. వెంకటరత్నం (కృష్ణా).

నాంత సుబ్బారెడ్డి (కర్నూలు). బంపు నరసింహులు. అరిబండ లక్ష్మీనారాయణ, దుంపల పుల్లారెడ్డి (నెల్లూరు), చాగంరెడ్డి సర్కింహారెడ్డి, బాదం వీరారెడ్డి, ఎస్. ఎల్. నారాయణ. డాక్టర్ జెట్టి శేషారెడ్డి. దామా వెంకయ్య, బి. రమణయ్య (నెల్లూరు), అన్నే నారాయణరావు (ఎ జా మా బాద్), వానిరెడ్డి వెంకటప్పయ్య (విశాఖపట్నం). సి. రామనరసయ్య, టి. సరహరి. సిహెచ్. యాదగిరిరావు, వి. కట్టమల్లు (వరంగల్లు).

# సైగాన్‌లో మూడు వేలక్రైస్తవులప్రదర్శన

## ప్రధాని కి ప్రభుత్వం చేతగానిదని నిరసన

సైగాన్, ఏప్రిల్ 24

సైగాన్ నెనిక పాలక మండలి 'అసమర్థులు' 'పరికిపందలు' అని నిరసిస్తూ, మూడువేలమంది రోమన్ కాథలిక్ క్రైస్తవులు యీరోజు యిక్కడ ఒక ప్రదర్శన జరిపారు.

ప్రభుత్వం తమవారికి రక్షణ కల్పించలేక పోయినందుకు. ఆ ప్రదర్శన అనంతరం జరిగిన బహిరంగసభలో పలువురు వక్తలు ప్రధాని కీని విమర్శించారు.

సైగాన్‌కు 5 మైళ్ళదూరాన్న మరో చిన్న పట్టణంలో కూడా యిలాంటిదే మరో ప్రదర్శన జరిగింది.

# సైగాన్ చేరువులో గెరిల్లాల చర్య

సైగాన్, ఏప్రిల్ 24

నిన్నరాత్రి సైగాన్‌కు 11 మైళ్ళదూరంలో ఒక పోళీ మిలుమిద వియత్‌కాంగ్ గెరిల్లాలు దాడిచేసి, దానిని ధ్వంసంచేసివేశారు. ఫ్యాక్టరీకి కాపలావున్న సైగాన్ ప్రభుత్వపోలీసులు కొందరిని చంపివేశారు. ఫ్యాక్టరీలోని కొంత సరుకును వారు తమ వెంట తరలించుకుపోయారు.

ఉత్తర వియత్నాంలో నిన్న ఒకచోట అమెరికన్ జెట్ విమానాలూ, రష్యన్ తయారీ మిగ్ విమానాలకూ మధ్య పోరాటం జరిగి రెండు మిగ్ విమానాలు కూల్చివేయబడినట్లు నేడిక్కడ అమెరికన్ వైమానికులు ప్రకటించారు.

అమెరికాలోని చెస్టర్‌లు కృతఘ్నుడుండె అమ్మబడిన వ్యక్తి ఇంకా స్వేచ్ఛగా లేడు.

అమెరికా పత్తిడులు

# ప్రభుత్వ లొంగుబాటు వైఖరికి ప్రజాస్వామ్యశక్తుల తీవ్రప్రతిఘటన

## రాజమండ్రి పత్రికాగోష్ఠిలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీరాజశేఖరరెడ్డి వివరణ

రాజమండ్రి, ఏప్రిల్ 25

అమెరికా సామ్రాజ్యవాదుల పత్తిడికి భారత ప్రభుత్వం ఒక వైపున లొంగుబాటు తనం ప్రదర్శిస్తూందనీ అయితే అదే సమయంలో భారత ప్రజాస్వామిక శక్తులు ఈ ప్రమాదాన్ని గుర్తించి చాలా గట్టిగా ఈ లొంగుబాటు విధానాన్ని ఎదుర్కొంటున్నాయనీ ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నిన్నయిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నిన్నఉదయం రాజమండ్రి కొత్తపేట శ్రీ పొట్టి శ్రీరాములు గ్రంథాలయంలో కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, సానుభూతిపరుల సమావేశంలో జాతీయ అంతర్జాతీయ రాజకీయపరిస్థితులపైన పార్టీ నిర్మాణం వగైరా అంశాలపై సవిస్తరంగా వివరించారు. సమావేశానికి శ్రీ బిట్టూరి ప్రభాకరచౌదరి అధ్యక్షత వహించారు.

అనంతరం జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో శ్రీ రాజశేఖరరెడ్డి ప్రసంగిస్తూ "ఇటీవల భారత ప్రభుత్వ విధానంమీద, రాజకీయాలమీద దేశంలోని అభివృద్ధి నిరోధకులు, అమెరికా సామ్రాజ్యవాదుల పత్తిడి ఎక్కువవుతున్నదనీ ప్రపంచ బ్యాంకు గొంతెమ్మ కోర్కెలు ఎక్కువౌతున్నాయనీ ఎరువుల ఫ్యాక్టరివగైరాల విషయంలో ప్రభుత్వంలొంగుబాటుతనంచూపుతోందనిఅన్నారు. కాని భారత ప్రజాస్వామిక శక్తులుఈ ప్రమాదాన్నిగుర్తించి, చాలా గట్టిగా ఈ విధానాన్ని ఎదుర్కొంటున్నవని" అన్నారు. ఈలొంగుబాటు విధానాన్నిప్రజా వ్యతిరేక దేశంలోని వివిధ భాగాలలో కృతనిశ్చయంతో ఎదుర్కొంటున్నాయనడానికి తార్కాణం ఈనాడు ఆ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ఉన్నత్తంగా, శక్తివంతంగా ఇంతకుముందు కంటే హెచ్చుగా వుండటమే నన్నారు.

ఈనాటి ఈ ప్రజా ఉద్యమాలలో అభ్యుదయ ఏజెంట సంయుక్త కార్యాచరణ దీనికోటాటు అభివృద్ధికర కాంగ్రెసు వాదుల కలయికగమనార్హమైన విశేషం..అని అన్నారు.

రాబోయే ఎన్నికలను గురించి మాట్లాడుతూ "అన్నిఅభ్యుదయ పార్టీలతోను, ప్రజాస్వామిక ప్యాలతోను, గ్రూపులతోను,అభ్యుదయ వాదులతోను, కలిసి కాంగ్రెసుకో వీరోధి, దాని గుత్తాధిపత్యాన్ని బద్దలు గొట్టడానికి, పార్టీఐక్యతను నిర్మించడానికి కృషి చేస్తుందని, ఈ ఆశయం కోసం మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీతో ఐక్యంచానికి రావడం కూడాహర్షణీయమని అన్నారు.

"రెండు కమ్యూనిస్టుపార్టీలు ఏనీనమౌతాయనిఅలాగే భారత కమ్యూనిస్టుపార్టీ ఛైర్మన్ పదవినుండి కామ్రేడ్ ఎస్. ఎ. డాంగే తొలగించబడతారని ప్రచారమైన వార్తలు శుద్ధ కట్టుకథలు" అని శ్రీ రాజశేఖరరెడ్డి అన్నారు.

# కామన్వెల్తునుండి భారతదేశం వైదొలగదు

## లోక్‌సభలో స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

కామన్వెల్తు నుండి భారతదేశం వైదొలగాలన్న సూచనను విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో నిరాకరించారు.

భారతదేశం కామన్వెల్తునుండి వైదొలగితే లాభాలకన్నా నష్టాలే ఎక్కువగా ఉంటాయని ఆయన అన్నారు.

అయితే ఈ లాభ నష్టాలను గురించి ఎప్పటి కప్పుడు అందనా వేసుకొంటూ వుండాలి. అని ఆయన అన్నారు. లాభాలకంటే నష్టాలే ఎక్కువగా ఉన్నాయనే అభిప్రాయానికి ప్రభుత్వం గనక వస్తే కామన్వెల్తులో కొనసాగే విషయంపై ప్రభుత్వం తీవ్రంగా పరిశీలించగల దన్నారు.

శ్రీయుతులు యస్. యం. బెనర్జీ, డి. సి. శర్మ అడిగిన ప్రశ్నలకు సమాధానంగా విదేశాంగ మంత్రి పై సమాధాన మిచ్చారు. భారత - పాక్ సంఘర్షణ సమయంలో బ్రిటన్ అనుసరించిన వైఖరికి నిరసనగానూ,భారతప్రధాని అమెరికాపర్యటన నుండి తిరిగి వచ్చే సమయంలో లండన్ విమానాశ్రయంలో అమెరికా స్వాగతం చెప్పకుండా బ్రిటిష్ ప్రధాని అనుసరించిన అనుచిత వైఖరికి నిరసనగానూ భారతదేశం కామన్వెల్తునుండి వైదొలగాలనే భావం దేశ ప్రజలలో బలపడడం లేదా అని శ్రీ యస్. యం. బెనర్జీ ప్రశ్నించారు.

# ఉత్తర ప్రదేశ్‌లో మొత్తం డిటెన్యూల విడుదల

లక్నో, ఏప్రిల్ 25

ఉత్తరప్రదేశ్‌లోని వివిధ జైళ్ళలో వున్న మొత్తం 32 మంది మార్క్సిస్టు కమ్యూనిస్టు డిటెన్యూల నందరినీ విడుదల చేయవలసిందిగా ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అదేశాలు పంపించిందని నేడిక్కడ అధికార పూర్వకంగా తెలియచేయబడింది.

# డుండంలో ప్రజలపై బాష్పవాయువు

## 11 మంది అరెస్టు

కలకత్తా, ఏప్రిల్ 24

ఇక్కడికి ఏడుమైళ్ళ దూరంలోఉన్న డుండంవద్ద పోలీసులతో ఘర్షణపడ్డ కోపోద్రిక్తులైన ప్రజలపై పోలీసులు నేటిరాత్రి బాష్పవాయువు ప్రయోగించారు.

# నేపాల్ - భారత సంబంధాలలో నూతన దశ

## అహమ్మదాబాద్‌లో శ్రీ భాఫా ప్రసంగం

అలహాబాదు, ఏప్రిల్ 25

నేపాల్‌లో పంచాయతీ శకం ప్రారంభం కావడంతో, భారతదేశం నూతనత్వం సంతరించుకొనడంతో గతకొద్దిసంవత్సరకాలంలో భారత్ - నేపాల్ సంబంధాలు కొత్త దశలో ప్రవేశించాయని నేపాల్ ప్రధాన మంత్రి సూర్యబహాదూర్ భాఫా నే డిక్కడ అన్నారు.

మనం ఏకస్వరం, నిర్మాణాత్మకంగా, లక్ష్యసాధన దృష్టితో చూచుకోవాలి అని ఆయిన అన్నారు.

శ్రీ భాఫా, నేటిక్కడ భారత - నేపాల్ మైత్రి పోరమ్‌ను ప్రారంభోత్సవం చేస్తూ ఉభయదేశాల మధ్య పున్న స్నేహ సంబంధాలను సుదృఢం చేయాలనీ అన్నారు.

ఈ లాంటి మైత్రి మండలి స్థాపనవల్ల ఉభయదేశాల ప్రజలు మరింతసన్నిహితంగా గలరని ఆయన అన్నారు.

ఈ పోరమ్ అధ్యక్షుడు, అలహాబాద్ మాజీమేయరు శ్రీ యస్. యన్. కర్కార్ శ్రీ భాఫాకు స్వాగతం చెబుతూ, నేపాల్ ప్రత్యేక దేశమైనా మత సాంస్కృతిక వ్యవహారాల దృష్ట్యా భారతదేశానికి అనుబంధింపబడివుందని అన్నారు.

# రైలు ప్రేలుళ్ళకు నాగులు కారకులని తేలితే ప్రభుత్వ వైఖరిలో మార్పు

## లోక్‌సభలో ప్రధాని శ్రీమతి గాంధీ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

ఇటీవల అస్సాములో జరిగిన రైలు ప్రేలుళ్ళకు నాగ రహస్య నాయకులే బాధ్యులని నిరూపించబడితే వారితో సంప్రదింపులు సాగించే విషయంగూర్చి ప్రభుత్వం పునఃపరిశీలించవలసి వుంటుందని నేడు లోక్‌సభలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

అయితే ఆ ప్రేలుళ్ళకు బాధ్యులు ఫలానా వారని సమ్మకంగా నిర్ధారణ కాలేదని ఆమె అన్నారు. లండనరపడి ఏ నిర్ణయానికి రావలదని ఆమె సభను కోరారు.

"పరిశీలన జరపడంలో తొర్పడేందుకై హోం శాఖ నుంచి ఉన్నతోద్యోగిని ఒకరిని ఆ ప్రదేశానికి పంపుతున్నారు. త్వరలో నిర్ణయానికి రాగలందులకు ఆయన తోడ్పడతారు" అని ఆమె చెప్పారు.

లుండింగ్, దిమాపూర్‌లో ఇటీవల జరిగిన ప్రేలుళ్ళ గురించి పార్లమెంటులో జరిగిన రెండున్నరగంటల చర్చలో తోక్యం కలిగించుకొని శ్రీమతి గాంధి మాట్లాడుతూ చాల ఘాతుకములయిన ఈ దౌర్జన్య చర్యలను బాధ్యులుగా నిరూపింపబడిన వారిమీద కఠోరచర్యలు తీసుకోబడతాయని హామీ యిచ్చారు.

నూరుమందికిపైగా ప్రయాణీకుల మరణానికు, రెండువందలమందికి పైగా గాయపడడానికి కారణభూతములయిన ఆ ప్రేలుళ్ళ విషయంలో ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యులంతా సంతాపమూ, కోపమూ ప్రదర్శించారు.

ఈ ఘటనలు రక్తాన్ని ఉడుకెత్తించేస్తున్నాయంటూ రైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ చర్చను ప్రారంభించారు.

దుష్కృత్యులయెడ తక్షణం, గట్టి ప్రతిచర్య తీసుకోవాలన్నారు.

శ్రీ పాటిల్ నాగ విద్రోహులే ఆ పని చేశారనిఅనలేదు. కాని, వెనువెంటనేరహస్య నాగ నాయకులతో సంధానములు జరపడం గురించి మాట్లాడారు. విద్రోహుల్ని అణచివేయడం తీసుకొంటున్న చర్యలతో ఏమీ సంబంధం లేని అమాయక ప్రజలు నష్టపడ్డారన్నారు.

నాగ విద్రోహులు దొంగబాంబులు జరపకుండా చేసేటందుకు ఆ విధానంలో రైలు మార్గాన్ని కాపాడేందుకూ, రైళ్ళకు సాయుధ సిబ్బంది సాయం ఇవ్వడానికి చేసిన కృషిని వివరించారు. ఇంక ముందు దెబ్బ కాబోనే ఉండకుండా మాత్రమే పరిమితమయ్యే ఏర్పాట్లు చాలవనుకుంటానన్నారు.

ఆ ప్రాంతంలో రైలు మార్గాలకు రక్షణ ఇవ్వలేకపోయినదని ప్రభుత్వాన్ని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. ఉభయపక్షాల నుంచీ సభ్యులు ప్రేలుళ్ళలో మరణించిన, గాయపడిన వారి యెడ సానుభూతి ప్రకటించారు. రైల్వే కార్మికులు ప్రదర్శిస్తున్న కర్తవ్యపరాయణతను శ్లాఘించారు.

చర్చలలో నాగభూమి సమస్యలూ, నాగ రహస్య నాయకులతో సంభాషణలు గురించి అనేకమంది మాట్లాడారు. పాకిస్తాన్, చైనాలు నాగులకు సహాయం చేస్తున్నారని కొందరు అన్నారు.

స్వతంత్ర అస్సాం కొండజిల్లాల సభ్యుడు శ్రీ జి. జి. స్వెల్ ప్రసంగించిన అనంతరం శ్రీమతి గాంధి జోక్యం కలిగించు కొన్నారు.

సబబులేని కారణాలతో నాగజాతి వారిని నిందించ వందనీ, ఇంకా పరిశీలన సాగుతున్నదనీ ఆయన గుర్తు చేశారు.

ఈ దౌర్జన్యకాండను గురించి నాగభూమి ప్రభుత్వం ద్వారా నాగ రహస్యనాయకుల నుంచి తెలుసుకొనేటందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే వారిని కలుసుకోవడానికి రెండు మూడు రోజులు పడుతుందని ఆమె అన్నారు.

శ్రీ హిరేన్‌ముఖర్జీ (కమ్యూ) రైల్వే మంత్రి చెప్పినట్లు తుపాకీ గుండ్ల సమావేశించిగాక సానుభూతితోనూ అర్థం చేసుకొనే ప్రయత్నంతోనూ ఈ జట్టును సమూలచ్ఛేదం చేయాలి.

శ్రీ రఘునాథ్ సింగ్(కాం, దుష్కృత్యుల యెడ చాల దృఢంగా వ్యవహరించాలి. క్షమించరాదు తే అరాజకం ప్రబలుతుంది.

శ్రీ ఎ. పి. శర్మ (కాం) శ్రీ రఘునాథ్ సింగు అభిప్రాయాన్ని సమర్థిస్తూ రైల్వేశాఖ లోపం ఏమీ లేదన్నారు.

శ్రీ ప్రాంక్ అంథోనీ (నామినేటెడ్) నైనికాధికారులను యదేచ్ఛగా వ్యవహరించనివ్వాలి. ఇప్పుడు నడుస్తున్న నామమాత్ర నైనికవర్గాలతో సమస్య పరిష్కారం కాదు.

శ్రీ అర్. ఎస్. పాండే (కాం) మైకేల్ స్కాట్ బరాస కార్యవర్గికీ, బర్మాప్రభుత్వానికీ నాగ విద్రోహుల తరఫున వ్రాసిన లేఖలుదుదహరించి ఆయనను మళ్ళీ రాబుందా దేశంనుంచి పంపెయ్యాలన్నారు.

శ్రీ రామ్‌సేవక్ యాదవ్ (ఎస్. ఎస్. పి.) ప్రభుత్వం ఉహాపోహలలో జీవిస్తూంది.నాగుల విషయంపై ఒక వేపున బుజ్జగింపు విధానాన్నీ, వేరొక వేపున అణచివేసే పద్ధతినీ పాటిస్తూంది.

శ్రీ డి. బసవపక్కాయ (కాం) తెగల వారిలో అసంతృప్తినివెంపడం ద్వారానాక. అస్సాం ప్రభుత్వాన్ని బలిష్ఠంచేయడం ద్వారా ఈ సమస్య పరిష్కారం అవుతుంది.

శ్రీ హామ్‌బాబుదాస (ప్రసోపా) ఒకే భాషా మాట్లాడేవారు ఒక రాష్ట్రాంగంగా ఏర్పడాలనే మాటో సిద్ధాంతాన్ని నాగ, మిజో తెగవారుబాబుదాస్లు అనుసరిస్తున్నారన్న విషయాన్ని ప్రభుత్వం గమనించకపోతే చాల ప్రమాదం.

నాగులలోని తీవ్ర వాదుల చర్యలను తెగనుబాటునాయకులు ఖండించాలి. ప్రమాదాన్ని నిర్వహించలేని వారితో సంప్రదింపులు వ్యర్థం. వానిని నిలపాలి.

శ్రీ పి. సి. బరూవా (కాం) సైనిక చర్య తీసుకోక తప్పదంటే సమయం మించకుండా జరిగించాలి. అలస్యమయితే భారత సేనలు నాగభూమిలో పాక్ చైనా సైనికులతో తలపడవలసి వస్తుంది.

శ్రీ ప్రియగుప్త (ప్రసోపా) ఈశాన్య సైల్యేమండలంలో పనిచేస్తున్న రైల్వే పని వారికి ప్రభుత్వం ఒకప్పుడు ప్రత్యేక భత్యాలిస్తానంది. కాని ఇవ్వలేదు.

రైల్వేపనివారిలో విశ్వాసాన్ని పుత్పాహాన్నీ రేకెత్తించదగిన నట్లుగా వారికి త్వరలోనే ఏదో సౌకర్యాలు కలిగించ గలమని శ్రీ ఎస్. కె. పాటిల్ అన్నారు.

తరువాత శ్రీ రామసేవక్ సహాయ్, మహిలిహాయేలు తెచ్చిన ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను లోక్‌సభ నిరాకరించింది.

# వియత్నాంలో అమెరికా సైనికుని ఆత్మ వేదన

## ఇక్కడి పాత్రికేయుల తప్పుడు సమాచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

వియత్నాం యుద్ధంలో జరుగుతున్న సత్యాసత్యాలను అమెరికా పాత్రికేయులు ఎలా తల్లకిందులు చేసినదీపూసిమారెడుగాయ చేస్తున్నారో, వియత్నాం యుద్ధరంగంలో పున్న ఒక అమెరికా సైనికుడు ,అమెరికాలో పున్న స్నేహితునికి వ్రాసిన పుత్తరంలోతేట తెల్లమైంది.

అమెరికా సైనికుడు తన స్నేహితునికి యిలా వ్రాశాడు.

తప్పుడు సమాచారంలో అమెరికా సంస్థలు పడుతున్నది. మనం యేమి చేస్తున్నామో, ఏది నిర్దిష్టంగా పురోగమిస్తున్నదో మనం చెప్పడంలేదు. అమెరికన్ పాత్రికేయులు నిద్రపట్టులో వుంటున్నారు.

అమెరికా ప్రజలతోవాడు, తమకు గూడా తెలియకుండా వారిగా చేస్తున్నారేమోనని నేను భయపడుతున్నాను. ఇలా జరిగితే ఉభయులు నష్టపడతారు.

ఈ లేఖను మార్చి 19 న నేషనల్ గార్డియన్ వార పత్రికలో ప్రచురించారు. అమెరికా కాంగ్రెసు మొదట మార్చి 4 న దీనిని చదివారు.

అమెరికా సైనికుడు యింకా యిలా వ్రాశాడు :

వియత్నాంలో యేమి జరుగుతున్నదో పాత్రికేయులు వ్రాయడంలేదు. యుద్ధరంగంలో తీసిన ఫోటోలు అసలు యుద్ధరంగంలో తీసినవి కావు. వియత్నాంగ్ గెరిల్లాలు చేదులెత్తకొని, గుహలనుండి వస్తున్నారని తెలిపే ఫోటోలు పట్టి బూటకం అని పండెం కట్టవచ్చు.

వియత్నాంయుద్ధంలో సమాచారాన్నిఅమెరికా పత్రికలు వ్రాస్తున్న-తీరును ఖండిస్తూ ఆ సైనికుడు, మన సైనికులు, 50 మంది చనిపోయారు. 95 మంది గాయపడ్డారు. 16 మంది పట్టుబడ్డారు. చనిపోయిన 25 మందిని లాగివేయడం నేను కళ్ళారా చూచాను. అయితే 12 మందిని మాత్రమే మనం పోగొట్టుకొన్నట్లు